

కాజీపేట్ ప్రభాత వార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, సీఎం రేవంత్ రెడ్డి సలహా దారు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభకు పంపించేందుకు పార్టీ అధిష్టాన నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపి ఈ సందర్భంగా జంగారాఘవ రెడ్డి, వేం నరేందర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డికి జంగా రాఘవరెడ్డి శుభాకాంక్షలు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 06, మార్చి 2026 16 పేజీలు


## కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేయాలి

### రైతులకు సాంకేతిక పనిముట్లు అవసరం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




2లో

వరంగల్ సిటీ ప్రభాతవార్త రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య, విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్డిపిఎస్) పై కిసాన్ మేళా కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.



# భానుడి భగ.. భగ

2లో

### - రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు - భయటకు రావడానికి జంకుతున్న ప్రజలు - జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: వేసవి కాలం ప్రారంభంలోనే భానుడు ప్రతాపం చూపడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. గత వారం రోజుల నుండి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు భయటకు రావాడా నికి జంకుతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత ఎలా ఉండబోతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరుగనున్న నేపథ్యంలో ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బాధితులకు నమ్మకాన్ని కలిగించాలి..

### ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ సీపీ

2లో



2లో

వరంగల్ క్రైం మార్చి 5 ప్రభాతవార్త పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీకి ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

### రోడ్డు భద్రతపై చైతన్యం



## అరైవ్ అలైవ్ బాధ్యత...

2లో

వెంకటాపురం ప్రభాత వార్త : ఏజెన్సీ ప్రాంతంలో అనుక్షణం శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూనే ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం బుధవారం వెంకటాపురంలోని కాఫెడ్ స్కూల్ ఆవరణంలో పోలీసుల ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏటూరునాగారం ఏఎస్పీ శ్రీ మనన్ భట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

### డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలన్న ఏఎస్పీ..

### గోల్డెన్ అవర్‌లో స్పందన ప్రాణరక్షణకు కీలకం.

### ఏఎస్పీ మన్నన్ భట్.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు సీఐ రమేష్

# భానుడి భగ.. భగ

-రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

-భయటకు రావడానికి జంకుతున్న ప్రజలు

-జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్య నిపుణులు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభంలోనే భానుడు ప్రతాపం చూపడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. గత వారం రోజుల నుండి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు భయటకు రావాడానికి జంకుతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత ఎలా ఉండబోతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరుగనున్న నేపథ్యంలో ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**జాగ్రత్తలు:**

వేసవిలో దాహం వేయకపోయినా గంటకు ఒకసారి నీరు త్రాగాలి. ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో తలపై రుమాలు/టోపి/గొడుగు ధరించాలని, తెల్లటి కాటన్ దుస్తులు వేసుకోవాలి. బయటి ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయాలు,నిమ్మరసం, పెరుగు ఎక్కువగా తీసుకోవాలి. చిన్నపిల్లలు, వృద్దుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరమైతేనే బయటకు రావాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితి అయితే ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు, సాయంత్రం 5గంటల నుండి 7గంటల వరకు పనులు చూసుకోవాలని మధ్యాహ్నం సమయంలో ఇంట్లోనో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

గృహాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. ఇంతకుముందు వేడినీళ్లతో స్నానం చేసిన ప్రజలు ప్రస్తుతము చల్ల నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో కొంతమేరకు చలిగా ఉంటున్నప్పటికీ ఉదయం వేళల్లో మాత్రం ఎండ మండిపోతుంది. చలికాలంలో విద్యుత్ వినియోగము అంతంతమాత్రంగానే జరగగా ప్రస్తుతము విద్యుత్ మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. ప్రభుత్వము 200 యూనిట్లు లోపు విద్యుత్తు వినియోగించుకున్న వారికి జీరో బిల్లులు వస్తున్న సంగతి తెలిసిందే. ఎండలు మండుతుండడంతో జీరో బిల్లులకు పరిమితమైన విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్తు వాడి బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింత పెరిగి విద్యుత్తు వినియోగం కూడా అధికమవుతుంది. ఈ సంవత్సరం వర్షాలు కూడా అధికంగా పడ్డాయి. చలి తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. కొద్ది రోజులు మంచు దుప్పటి కప్పుకొని చలికాలంలో వాహనాల రాకపోకలకు అది కూడా కలిగింది. ఈ సంవత్సరం ఎండలు కూడా ఎక్కువగానే ఉంటాయని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు. అధిక వర్షాలు కురిసినందున ఎండలు తక్కువగానే ఉంటాయని అనుకున్నప్పటికీ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే భూగర్భ జలం తగ్గుతూ వస్తుంది. గుర్తించిన అధికారులు నీటి సంరక్షణ చర్యలు కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. వ్యర్థపు నీరు వృధాగా పోకుండా ఉపాధి పథకం కింద ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. నీటి పొదుపుపై, సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలను చేపట్టారు. ఉపాధి సిబ్బంది గుర్తించిన ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణము కొనసాగుతుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో శీతల పానీయాలకు గిరాకి పెరిగింది. జ్యూస్ షాపులో గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణాలలో కొత్తగా వెలుస్తున్నాయి. కొంతకాలంగా మూల పడ్డ జ్యూస్ దుకాణాలు తిరిగి తెరుస్తూ వివిధ రకాల జ్యూస్ అమ్ముతున్నారు. ఎండకు దాహాన్ని తీర్చుకునేందుకు ప్రజలు పండ్ల రసాలు తాగుతున్నారు. ఇదే అదునుగా చేసుకొని జ్యూస్ దుకాణాల యజమానులు ధరలను పెంచారు. అయినప్పటికీ జనం వెనకాడడం లేదు. ప్రధాన రహదారుల పక్కన కూడా పండ్ల రసాల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. చలి కారణంగా రాత్రి వేళల్లో ప్రయాణించని జనం ప్రస్తుతం చలి తీవ్రత తగ్గడంతో రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేస్తున్నారు. డే టైం ఎక్కువగానే ఉంటుంది. సాయంత్రం ఆరు గంటల తర్వాతే చీకటి పడుతుంది. పొద్దు నిలుస్తుంది. ఈ వేసవిలో వ్యవసాయరంగం విద్యుత్ వినియోగం తగ్గి గృహ రంగం విద్యుత్ వినియోగం పెరగనుంది. గృహాల్లో ఇంతవరకు జనం ఫ్రిజ్లు అంతగా ఉపయోగించలేదు. ఇక ఫ్రిజ్ లు కూడా ఉపయోగించనున్నారు. కొందరు కొత్త కూలర్లు, ఫ్రిజ్లు కొనుగోలు చేస్తున్నారు. సీజన్ ప్రారంభం కావడంతో వాటికి కూడా గిరాకి పెరిగింది. చలికాలంలో వెచ్చదనాన్ని కోరుకున్న జనం ఎండాకాలంలో చల్లదనాన్ని కోరుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం వేసవిలో ఎండలు మండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వేసవిలో ఎండ దెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులు, డాక్టర్లు సూచిస్తున్నారు. ఈ వేసవిలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతాయి. పనుల వద్ద కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు పలు సూచనలు కూడా చేస్తున్నారు. ఎండ తీవ్రత పెరగకముందే ఉపాధి కూలీలు పనులు పూర్తి చేసుకొని ఇంటి ముఖం పడుతున్నారు. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## అరైవ్-అలైవ్‌తో రోడ్డు భద్రతపై చైతన్యం

డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలన్న ఏఎస్పీ

గోల్డెన్ అవర్‌లో స్పందన ప్రాణరక్షణకు కీలకం. ఏఎస్పీ మన్నన్ భట్.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు. సీఐ రమేష్

**వెంకటాపురం ప్రభాత వార్త :** ఏజెన్సీ ప్రాంతంలో అనుక్షణం శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూనే ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం బుధవారం వెంకటాపురంలోని కాఫెడ్ స్కూల్ ఆవరణంలో పోలీసుల ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏటూరునాగారం ఏఎస్పీ శ్రీ మనన్ భట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.డ్రైవర్లపై ప్రజల ప్రాణాల బాధ్యత.డ్రైవింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ప్రాణాలతో ముడిపడిన బాధ్యత అని ఏఎస్పీ స్పష్టం చేశారు. స్టీరింగ్ పట్టిన ప్రతి క్షణం పలువురు ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్ చేతుల్లోనే ఉంటాయని గుర్తుచేశారు. వేగం, నిర్లక్ష్యం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ప్రయాణించే వాహనాల డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు."గోల్డెన్ అవర్‌"లో స్పందన ప్రాణరక్షణకు కీలకం. ఏఎస్పీ మన్నన్ భట్.రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను"గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఏఎస్పీ వివరించారు. ఈ సమయంలో క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రమాదాన్ని చూసి భయంతో వెళ్లిపోకుండా మానవత్వంతో స్పందించాలని కోరారు. "గుడ్ సమారిటన్" పథకం కింద ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందజేస్తారని చెప్పారు. సహాయం చేసిన వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని ఏఎస్పి మన్నన్ భట్ భరోసా ఇచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దు. సిఐ ముత్యం.రమేష్,వెంకటాపురం.మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమేకాక, సామాజికంగా కూడా ప్రమాదకరమని సీఐ ముత్యం రమేష్ పేర్కొన్నారు. మద్యం ప్రభావంలో ప్రతిస్పందన శక్తి తగ్గిపోతుందని, అంచనాలు తప్పిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తాయని వివరించారు. ఒక క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారి తీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించిన వారు వాహనం నడపకుండా చూడాలని సీఐ ముత్యం రమేష్ పిలుపునిచ్చారు.బాధితుల సందేశాలు – చైతన్యానికి దారి.ఇంతకుముందు రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితుల అనుభవాలను కార్యక్రమంలో వినిపించారు. వారి సందేశాలు విన్న తర్వాత రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో పాల్గొన్న వారందరికీ స్పష్టమైంది. ఒక చిన్న తప్పిదం జీవితాంతం బాధకు కారణమవుతుందని బాధితులు వెల్లడించిన విషయాలు సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించాయి.హెల్మెట్లు పంపిణీ – క్రీడా కిట్లు అందజేత.కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు.రోడ్డు భద్రతతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ముత్యం రమేశ్, ఎస్ఐలు కె. తిరుపతిరావు, జె. సతీష్, జి. కృష్ణప్రసాద్, పీఎస్ఐలు జి. తిరుపతి రెడ్డి, ఎం. సాయికృష్ణ తదితర పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వాజేడు,వెంకటాపురం ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.





## బాధితులకు నమ్మకాన్ని కలిగించాలి..

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ సీపీ

**వరంగల్ క్రైం మార్చి 5 ప్రభాతవార్త** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీకి ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేయాలి

రైతులకు సాంకేతిక పనిముట్లు అవసరం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి ప్రభాతవార్త** రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య,విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్డిపిఎస్) పై కిసాన్ మేళా కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు,యంత్రాంగ వినియోగం,పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023-2025 సంవత్సరాల మధ్య కాలంలో నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు,ఫలితాలను ప్రతిబింబించే సిడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితుల మార్పులకు అనుగుణంగా నూతన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శాస్త్రీయ సేవలు, శిక్షణలు, సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ పంట మార్పిడి పద్ధతిని అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్,వరంగల్ జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి రవినధర్ సింగ్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావ్,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి,అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మల,జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగపాణి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపురం, మార్చి 5, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నర్సంపేట మెడికల్ కాలేజీ స్పెషలిస్ట్ వైద్యులచే మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. ప్రత్యేక వైద్యులు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చిన్నపిల్లల వైద్యులు, స్త్రీల వైద్య నిపుణులు, కంటి వైద్యులు, డెంటల్ వైద్యుల, బృందంచే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నందున మండల ప్రజలు వినియోగించుకోవాలని, ప్రాథమిక మండల ప్రజలు స్పెషలిస్ట్ వైద్యుల సేవలు పొందాలని కోరారు. క్యాంపును విజయవంతం చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి క్యాంపు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. బుధరావుపేట పరిధిలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు సందర్శించారు. శుక్రవారం రోజున జ్యోతిబాపూలే స్కూల్లో ఆర్‌బిఎస్‌కే, స్పెషల్ వైద్యుల బృందంచే వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, ఆరోగ్య విద్య బోధించడం అవసరమైన వారిని రెఫెరల్ సర్వీస్ కోసం పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ అరుణ్ కుమార్ జోషి, కళాశాల ప్రిన్సిపాల్ అనిత, కమ్యూనిటీ ఆఫీసర్ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి ,దేవి కఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, నర్సింగ్ ఆఫీసర్ చిన్ని, సబిత, హెల్త్ అసిస్టెంట్‌లు భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ స్థానంలో అవకాశం కల్పించాలి

నల్లబెల్లి, మార్చి 5, ప్రభాతవార్త



రాబోయే రాజ్యసభ స్థానాల్లో తెలంగాణ నుంచి మాదిగ సామాజిక వర్గానికి సీట్లు కేటాయించాలని అన్నగారిణ వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరికి కోర్నెల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సి, ఉప కుల వర్గాల్లో ముఖ్యమైన వర్గమైన అప్పటికి ప్రస్తుత పార్లమెంటులో ప్రాతినిధ్యం లేదని గత లోక్సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్కటి ఇక్కడ సైతం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కేవలం ఓటర్లుగా మాత్రమే కాకుండా రాష్ట్ర ఏర్పాటు నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన వర్గం వ్యవసాయం నుంచి కులవృత్తులు చిన్న తరహా వ్యాపారాలు సామాజిక సేవ రంగాల వరకు ప్రతి రంగంలో మాదిగలు ఈ సమాజానికి జాతికి హార్దిక బలం అలాంటి వర్గానికి రాజకీయంగా పరిపాలనాపరంగా తగిన ప్రాధాన్యతను ఇవ్వకపోవడం కల్పించకపోవడం ప్రజాస్వామ్య ధర్మం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల అభ్యున్నతి కోసం ప్రత్యేక ఆలోచన చేసి రాజ్యసభ స్థానానికి మాదిగలకు అవకాశం కల్పించి ప్రజాస్వామ్య ధర్మాన్ని కాపాడాలని కోరారు. అప్పుడే సమాజంలో సమానత్వానికి నిదర్శనంగా ప్రభుత్వం నిలుస్తుందని ప్రజలు నమ్ముతారన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



వ పాపయ్య పేట గ్రామంలో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరెడ్డి గురువారం పరామర్శించారు. మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ చిన్న కుమారుడు ప్రమాదానికి గురైనాడు. చికిత్స తీసుకొని ఇంటి వద్ద కోలుకుంటున్న యువకుడిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి, పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, రంజిత్, కంది క్రిష్ణ చైతన్య, వీరా సింగ్ రవి నాయక్, మజ్జిక రాంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ బండి హరీష్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఆయా గ్రామాల అధ్యక్షులు కొమురయ్య, రవి నాయక్, మాజీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, నాయకులు మేడి సంతోష్, కన్నమ్ సందీప్, వినోద్ పాల్గొన్నారు.

## మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి



నల్లబెల్లి, మార్చ్ 5, ప్రభాతవార్త

మా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు మండలంలోని మూడు చెక్కల పల్లె గ్రామ సర్పంచ్ సపోర్ట్ కవిత దేవి నాయక్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మూడు చెక్కల పల్లె గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఉద్యోగులు, కూలీలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారి నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రత్యేక చొరవ చూపి మా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూజీ, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్, స్థానిక వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్



దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో కత్తుల రాజమ్మ సాంబయ్యల కుమార్తె కత్తుల శ్రీజ-గణేష్ యాదవ్‌ల వివాహ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించి, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి తాము ఇచ్చిన హామీ మేరకు అవనీ స్కీమ్ 10116 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు గాజు శివాజీ, కుక్కమూడి రాజేందర్, మహ్మదాపురం మల్లంపల్లి మాజీ ఎంపిటిసి సౌదారపు సారంగపాణి, నాయకులు వంగ రమేష్, పొన్నాల మైపాల్, రంపీస మల్లయ్య, కుక్కమూడి చిరంజీవి, అంబీరు శివాజీ, కుక్కమూడి శ్రీను, తలబోయిన సంపత్, రాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీనీ బలోపేతం చేయాలి



దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త

గ్రామగ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కేశవపురం గ్రామంలో గురువారం ఇటీవల బొంతసాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా సాయి కుమార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఆయన సేవలు ఎప్పుడు మర్చిపోమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దేవూరి నారాయణరెడ్డి, మోడెం విద్యాసాగర్, యాదగిరి, సుధాకర్, రమేష్, అరవింద్, శివ, ప్రమోద్ కుమార్, వేణు, రాము, దిలీప్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గటిక



నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త

వాగ్యనాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్య అనురాధహిరాలాల్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజ హరికిషన్ నాయక్, వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, బంజారపల్లి మాజీ సర్పంచ్ బాధవత్ రవి, మాజీ సర్పంచ్ బొల్లేబోయిన వీరస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ అనిల్, వార్డు సభ్యులు సేవాలాల్, బోడ శంకర్, బోడ మంగీలాల్, మాజీ వార్డు సభ్యులు ఆల్య నాయక్, బిఆర్ఎస్ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్ ,తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వద్దే సురేష్ మహేష్ మేనకోడలు శ్రుతినిఖిల్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మండల నాయకులు బొల్లెబోయిన వీరస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మాతంగి రాజు, బొల్లేపల్లి శ్రవణ్, సుంచు సుమన్, ఎగ్గడి భరత్, కందిమల్ల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా యువకుడు దుర్మరణం

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ యువకుడు దుర్మరణం చెందిన ఘటన చెన్నారావుపేట మండలంలోని ఎల్లయ్య గూడెం గ్రామ సమీపంలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన పిట్టల అరవింద్ (22) చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చాడన్నారు. అనంతరం రాత్రి తిరిగి వెళుతున్న క్రమంలో ఎల్లయ్య గూడెం శివారు మాధవ నగర్ మూల మలుపు దగ్గర ప్రమాదవశాత్తు వాహనం బోల్తా పడి మొక్కజొన్న చేనులోకి దూసుకెళ్లింది అన్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో అరవింద్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. సమాచారం అందుకున్న స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి చేరుకున్నారు. కాగా మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.




# అనుమతి లేకుండా రోడ్డుపై స్టేజీ నిర్మాణం...!?

**శివాజీ జయంతి ఉత్సవ**

**కమిటీ సభ్యులపై కేసు నమోదు**

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త

నేషనల్ హైవేపై ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా స్టేజీ ఏర్పాటు చేసి, ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం కలిగించిన ఉత్సవ కమిటీ సభ్యులపై కాటారం పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని కాటారం నుండి మహదేవపూర్ వెళ్లే జాతీయ రహదారిపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒక స్టేజీని ఏర్పాటు చేశారు. దాదాపు 8 గంటల పాటు సాగిన ఈ వేడుకల వల్ల వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్యవసర



పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు, సాధారణ ప్రజలు ఈ అడ్డంకి వల్ల తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా రవాణాకు విఘాతం కలిగించడమే కాకుండా, కనీస అనుమతులు తీసుకోకుండా రహదారిని దిగ్బంధించినందుకు గాను, ఆహ్వాన పత్రికలో పేరున్న ముగ్గురు ప్రధాన కమిటీ సభ్యులపై పోలీసులు ప్రాథమికంగా కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఈ ఘటనలో బాధ్యులైన మిగిలిన సభ్యులను కూడా నిందితులుగా చేర్చి తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. చట్టపరంగా జరిగిన ఈ కేసు నమోదుపై కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలోనూ, బయట తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా సరే, చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. ప్రజా రక్షణ, సాఫీగా సాగే రవాణా వ్యవస్థ పోలీసుల ప్రాధాన్యతని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## గోపాల్‌పూర్ లో మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో నేడు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుర్గం లచ్చయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పారు. పుట్ట మధు సూచన మేరకు బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు. ఏ ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజబాబు నేత జనగాం, గాజుల విక్రమ్, కామిడీ ప్రమోద్, జనగాం సదవలి, సెగ్గం రవి, కుసుమ బానయ్య తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

## బహుజన బిడ్డలపై పోలీసుల సుమోటో కేసు.. ఎలా?

**బీసీ సంఘాల తీవ్ర ఖండన**

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించిన కమిటీ సభ్యులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడాన్ని కాటారం మండల బీసీ ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. బడుగు బలహీన వర్గాల వారిపై ఇలాంటి చర్యలు బహుజనులపై లక్ష్యంగా పెట్టుకున్న కుట్రలా ఉన్నాయని సంఘాలు మండిపడ్డాయి. ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రగా సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, సామాజిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే, ఈ ర్యాలీకి సంబంధించి పోలీసులు తాజాగా సుమోటోగా కేసు నమోదు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన బీసీ సంఘాల నాయకులు, హిందూ ధర్మ పరిరక్షకుడు శివాజీ మహారాజ్ జయంతిని శాంతియుతంగా జరుపుకోవడం తప్పా అని ప్రశ్నించారు. బహుజనుల లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఈ విధంగా కేసులు నమోదు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన శోభాయాత్రపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని మండిపడ్డారు. ఉత్సవ కమిటీ సభ్యులపై నమోదు చేసిన సుమోటో కేసులను తక్షణమే ఎత్తివేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో సామాజిక వర్గాల సంఘటిత శక్తితో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించాయి.

## కుదురుపల్లిలో శరవేగంగా పారిశుధ్య పనులు

**పర్యవేక్షించిన సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి**

మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కుదురుపల్లిలో పారిశుద్ధ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని డ్రైనేజీలని పారిశుద్ధ కార్మికులు శుభ్రపరుస్తూ శానిటేషన్ చేస్తున్నారు. పనులను సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి స్వయంగా పాల్గొని పర్యవేక్షిస్తున్నారు. కార్మికులకు సూచనలు చేస్తూ మురికి నీరు నిల్వకుండా చెత్తా చెదారాన్ని తొలగించాలని కార్మికులను ఆదేశించారు. కుదురుపల్లిని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి తెలిపారు.

## వీరాపూర్ చెరువు, గారేపల్లి పైపులైన్

**భూసేకరణ ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ సంయుక్త తనిఖీ**

**భూసేకరణ సమస్యలపై సమీక్ష**

**అధికారులకు సబ్ కలెక్టర్ కీలక ఆదేశాలు**

**క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన**

**బాధితులు, అధికారులతో సబ్ కలెక్టర్ ముఖాముఖి**

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ వీరాపూర్ చెరువు మరియు గారేపల్లి పైపులైన్ భూసేకరణ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి, ప్రాజెక్టు పనులకు ఆటంకంగా మారిన భూసేకరణ సమస్యలపై లోతుగా సమీక్షించారు. తనిఖీ అనంతరం సబ్ కలెక్టర్ ఇరిగేషన్ డీఈఈ, ఏఈఈ, రెవెన్యూ గిర్దావర్, సర్వేయర్ మరియు ఎంఈఐఎల్ సిబ్బందితో సమావేశమయ్యారు. భూసేకరణలో ఎదురవుతున్న సాంకేతిక మరియు న్యాయపరమైన చిక్కులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందాల్సిన పరిహారం మరియు భూమి రికార్డుల విషయంలో ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామాల ప్రతినిధులు మరియు భూమి కోల్పోతున్న లబ్ధిదారులతో సబ్ కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఆయన, రైతులకు న్యాయమైన పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వై .వి . రావు, ఎంఈఐఎల్ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక గ్రామ నాయకులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ సూచించారు.



## మండల మైనార్టీలకు నిధుల వరద

**మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్న**

**ఐటీ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**నేడు కృతజ్ఞతగా శ్రీధర్ బాబుకు**

**చిత్రపటానికి పాలాభిషేకం**

**విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సర్పంచ్**

**హసీనా భాను అక్బర్ ఖాన్**

మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల మైనార్టీలకు నిధుల వరద పారింది. మైనార్టీ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోటి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ప్రకటనలో తెలిపారు. మండలంలోని మైనార్టీ ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంజూరైన నిధుల ద్వారా కమ్యూనిటీ హాల్ 50, జామా మస్జిద్ 10, మదీన మస్జీద్ 20, కలిమా మస్జీద్ 10, బట్టి కొట్టు ప్రాంతంలోని మస్జీద్ 15, కబ్రస్తాన్ వద్ద సిసి రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 20, కాళేశ్వరం మస్జీద్ 20, అన్నారం మస్జీద్ 5లక్షల రూపాయలు మంజూరు అయినట్లు సర్పంచ్ హసీనాబాను తెలిపారు. మంజూరైన నిధులు మైనారిటీ సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరు కు కృషిచేసిన మంత్రికి మహాదేవపూర్ మండల కేంద్రంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించబడుతుందని, కావున మండలంలోని మైనార్టీ సోదరులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హసీనాబాను అక్బర్ ఖాన్ కోరారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గురువారం ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రానికి హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎ లాంటి, మాస్ కాపీయింగ్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు.

## చనిపోయినా చూపు నిలిచింది..
## కంటి దానంతో స్రవంతి అమరత్వం

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలానికి చెందిన దౌడు స్రవంతి (అంకిత) మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. అశోక్ కుమార్తె అయిన స్రవంతి ఈ నెల 3వ తేదీన మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల దురదృష్టవశాత్తు మరణించింది. అయితే ఆమె మరణం తర్వాత కూడా ఇద్దరికి వెలుగు ఇవ్వాలనే మహత్తర సంకల్పంతో కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. స్రవంతి యొక్క రెండు కళ్లను రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు భావోద్వేగంతో మాట్లాడుతూ, "మా కూతురు శారీరకంగా లేకపోయినా.. ఆమె కళ్లతో ఇంకొకరు ప్రపంచాన్ని చూస్తారు. ఆమె చేసిన కంటి దానం వల్ల ఆమె బ్రతికే ఉన్నట్టే అనిపిస్తోంది" అని తెలిపారు. స్రవంతి కుటుంబం తీసుకున్న ఈ మానవతా నిర్ణయం సమాజానికి గొప్ప సందేశంగా నిలుస్తోంది. ఒకరి జీవితంలో చీకటిని తొలగించి వెలుగునిచ్చే కంటి దానం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన మహత్తర సేవ అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరణానంతరం కూడా మానవత్వం చిరస్థాయిగా నిలుస్తుందని ఈ సంఘటన సమాజానికి స్ఫూర్తిగా నిలిచింది.

## ఉపాధిహామి అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలి

గార్ల,మార్చి5,ప్రభాతవార్త:



ఉపాదిహామిలో అవినీతికి పాల్పడిన వారిపై, వారికి అండగా నిలిచిన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న కోరారు. ఈ సందర్భంగా గురువారం దూపాటి జనార్దణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 4న స్థానిక రైతువేధికలో 17వ విడుత సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా నిర్వహించారన్నారు. గ్రామపంచాయతీలకు సంబందించిన ఆడిట్ పూర్తి నివేదికను ప్రవేశపెట్టకుండా జాప్యం చేశారన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు చెప్పకుండా మద్యలోనే వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామిలో అవినీతికి పాల్పడిన వారిని తప్పించడం కోసమే మద్యలోనే ముగించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సకృ, రాము, వెంకటేష్, లోకేష్, సదారంజన్, సాయి, రాంబాబు, రాజేష్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గార్ల,మార్చి5,ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న ఆశా వర్కర్ల వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశా డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు అందిచాలని, భీమా, ఈఎస్ఐ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలని, పనిబారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమాదేవి, రమణ, నమ్మి, కౌశల్య, మహేశ్వరి, వీరమ్మ, సుజాత, రాధిక, యశోధ, నాగరత్నం, ఆశాలు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డిని కలసిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి5,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేస్తున్న కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మహబూబాబాద్ మున్సిపాలిటి నూతన చైర్మన్ జ్యోతిరమేష్‌లు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




కొడకండ్ల, మార్చి 5 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయంపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా చాలాచక్కగా పాఠాలు చెప్పారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవడంవల్ల విద్యార్థులు నాయకత్వం, బాధ్యత క్రమశిక్షణను నేర్చుకుంటారు. పాఠశాల నిర్వహణ ఎలా జరుగుతుందో తెలుసుకునే అవకాశం లభిస్తుందని మనందరం మంచి పౌరులుగా ఎదిగి, సమాజ అభివృద్ధికి సహకరించాలన్నారు. స్వయంపరిపాలన దినోత్సవం మనకు ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుందని, బాధ్యతతో పని చేయాలని నేర్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోగా కోట వైష్ణవి, హెడ్మాష్టర్‌గా చెరుకు సూరజ్, ఉపాధ్యాయులుగా కోట మనోజ్, శాగంటి యశ్వంత్, తన్నీరు వెంకట అజయ్, బోళ్ల సాత్విక జవ్వాజి అమర్, పల్లె అభిలాష్, పల్లపు నవీన్, ఆదిరేష్మ, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



రేగొండ మార్చి 05 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన గురువారం రేగొండ మండలం నారాయణపురం గ్రామ శివారులో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహాదేవ్ పూర్ మండలం బొమ్మపురం గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి శ్రీమాన్ రెడ్డి (20), కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి అన్వేష్ (20) లు హైదరాబాదులో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు సొంత గ్రామాలకు వస్తుండగా మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై భూపాలపల్లి నుండి పరకాల వైపుకు వెళుతున్న టీజీ 37 4906 నెంబర్ గల కార్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న శ్రీమాన్ రెడ్డి, అన్వేష్ లు అక్కడికక్కడే నువ్వు చెందారు. సంఘటన స్థలానికి ఎస్సై చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

## వికలాంగుడికి అండగా అల్లం బాలకిషోర్ రెడ్డి



గీసుగొండ ప్రభాతవార్త .

ఊకల్ (హ) గ్రామానికి చెందిన వికలాంగుడు మండల కుమార్‌కు ప్రముఖ దాత అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. శారీరక వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి ఈ సాయం చేశారు. కష్టాల్లో ఉన్నవారికి ఎప్పుడూ అండగా నిలిచే బాలకిషోర్ రెడ్డి సేవా భావాన్ని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మనుగొండ ఉపసర్పంచ్ ఏంబాడీ సాంబరాజ్యం శంకర్, మాదాసి రాంబాబు, తుప్పరీ వికాస్, చాపర్తి కనకయ్య, ఏంబాడీ మధు, శంకర్, ఎండి. జావిద్ తదితరులు పాల్గొన్నారు. అల్లం బాలకిషోర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో సహాయం అందజేశారు.

## గోపాల్‌నగర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



బచ్చన్నపేట, మార్చి 5 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్‌లో ఉపాధిహామీ పథకం (ఈజీఎస్) నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి. సుమారు రూ.20లక్షలతో చేపట్టనున్న ఈ పనులను సర్పంచ్ కళ్యాణి పరుశురాములు గురువారం ప్రారంభించారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్, వార్డు సభ్యులు మలిపెద్ద మహాలక్ష్మీ సుభాష్, జానీ, ఐలయ్య, క్రాంతి, నాయకులు బొమ్మ నర్సింహులు, పస్తం రమేష్, పర్వతం బాస్కర్, గుర్రపు రమేష్, మర్కండయ్య, నాగరాజు, మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు గణపురం నగేష్, వల్లల సత్యనారాయణ, పోచయ్య, సిపిఎం నాయకులు పర్వతం నర్సింహులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి



బచ్చన్నపేట, మార్చి 5 ప్రభాతవార్త :

పిల్లలకు, గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని బండనాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు అన్నారు. గురువారం బండనాగారం అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎం ఎస్‌సి కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ అంగన్వాడి సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే పిల్లలకు గర్భిణీ బాలింతలకు మంచి నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని కోరారు. కమిటీ చైర్ పర్సన్‌గా సర్పంచ్ ఇజ్జగిరి రాములు, ఉపసర్పంచి మానపల్లి మల్లయ్య, స్కూల్ హెడ్మాస్టర్ హిమశ్రీ, అంగన్వాడి టీచర్ రజిత, గర్భిణీ బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

చిల్పూర్, మార్చి 5 ప్రభాతవార్త :



తల్లిగారి ఇంటివద్దనే ఉంటున్న ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యుల చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వంగలపల్లి గ్రామానికి చెందిన పాశికంటి భాస్కర్ కుమార్తె మాధురి (25) ప్రేమ వివాహం చేసుకుందని, ఆరునెలల తరువాత ఇరువురి మధ్య మనస్పర్థలు రాగా విడాకులు తీసుకున్నారన్నారు. కాగా, తమ కుమార్తె మా ఇంటివద్దనే ఉంటుందని జనవరి 23న రాత్రి 10గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులం అందరం పడుకున్నామని, ఐతే అదేరోజు రాత్రి 11.45గంటలకు లేచి చూసే సరికి తమ కుమార్తె మాధురి కనిపించలేదని, చుట్టుపక్కల, బంధువులలో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. తన కుమార్తె ఇంటినుంచి వెళ్లినప్పుడు గ్రీన్‌కలర్ టాప్, వైట్‌కలర్ లెగ్గిన్ ధరించి ఉందన్నారు. ఐతే తమ కుమార్తె కనిపించకపోవడానికి వడ్లకొండ మణికుమార్ కారణంగా అనుమానం ఉందని వారు సందేహం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియచేశారు.

# ఇచ్చిన మాటకి కట్టుబడి..

### హామీకి నిలువెత్తు నిదర్శనం కాకులమర్రి.

### సొంత ఖర్చుతో ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం ప్రారంభం.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు దంపతులు సొంత ఖర్చుతో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని రామాలయం వద్ద పుట్ట రూపంలో వెలసిన ఎల్లమ్మ తల్లికి గుడి కట్టిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన వారు, ఆ మాటను తప్పకుండా పాటిస్తూ బుధవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఎవరిపైనా భారం మోపకుండా, చందాలు సేకరించకుండా తమ స్వంత నిధులతోనే ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం విశేషం. శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. "ఎన్నికల సమయంలో అమ్మవారికి, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా బాధ్యత. ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ దంపతులను అభినందించారు.

# పండగ వాతావరణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

### కలెక్టర్ దివాకర టి.ఎస్.

### ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచన.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక్ర కార్యక్రమాలను జిల్లాలో పండగ వాతావరణంలో నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని, ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు కీలక సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించడం, అన్ని ఫైళ్లను ఈఆఫీస్ విధానంలోకి తీసుకురావడం, గ్రామాల్లో క్లీన్‌లినెస్ డ్రైవ్‌లు నిర్వహించడం చేపడతామని పేర్కొన్నారు. వారం రోజుల పాటు ప్రభుత్వ పథకాలు, ప్రజా ఆరోగ్యం తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

### నిర్లక్ష్యంపై కఠిన చర్యలు: కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర విభాగం, వృద్ధాప్య వార్డు, బాలల వార్డు, ప్రయోగశాల తదితర విభాగాలను పరిశీలించి సిబ్బంది వివరాలు, ఇన్‌పేషెంట్ల సంఖ్యపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, ఆహారం, సదుపాయాలపై సమాచారం పొందారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, గడువు ముగిసిన ఔషధాలు ఉండకూడదని, మందులు ఇచ్చే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన పరీక్షలు ఆసుపత్రిలోనే నిర్వహించి, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచి ప్రజల్లో నమ్మకం పెంపొందించాలన్నారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్మాణంలో ఉన్న అదనపు గదులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన ఇసుక రవాణా

## నిలిచిన ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర గ్రామంలో అటవీశాఖ అధికారులు దెయ్యాలవాగు గుండ్ల వాగు ప్రాంతంలో గురువారం ఉదయం ట్రెంచ్ కొట్టడం వల్ల ఇందిరమ్మ గృహాలకు ఇసుక రవాణా ఆగిపోయింది. ఈ ట్రెంచ్ తీయడం వలన రెవెన్యూ భూమిలో ఉన్న ఇసుకను కూడా తెచ్చుకోవడానికి వీలు కావడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. గతంలో ఎన్నోసార్లు అటవీ అధికారులకు రెవెన్యూ అధికారులకు మధ్య వాగ్వివాదం జరిగేది పట్టుకున్న ట్రాక్టర్లను సహితం విడిచిపెట్టిన సందర్భాలు ఉన్నాయి. అయినా ప్రతిసారి కొత్తయి అన్నట్టుగా అటవీ అధికారులు అత్యుత్సాహాన్ని చూపిస్తూ ఆటంకాలు కల్పిస్తున్నారని ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు వాపోతున్నారు. కేవలం మామూళ్ల కోసమే ఇలా ప్రవర్తిస్తున్నారని ఇది క్షేమకరం కాదని లబ్ధిదారులు అంటున్నారు. అడవులను కాపాడాల్సిన అధికారులు ఉన్నప్పటికీని అడవులు అంతరించిపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిసారి ట్రాక్టర్లు ఆపడం ఇసుకకు ఆటంకాలు ఏర్పడడం వలన లబ్ధిదారులకు ధరభారంగా మారుతుందని, అటవీ అధికారులు తమ వృత్తి ధర్మాన్ని విడనాడి శాడిజాన్ని చాటుతున్నారని ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి సీతక్క జోక్యం చేసుకొని పరిస్థితులను చక్కబెట్టాలని అటవీ అధికారులతో మాట్లాడాలని, లేనియెడల ఇళ్ల నిర్మాణం కొనసాగలేని పరిస్థితి ఉందని దీని ప్రభావం ప్రభుత్వం పై పడుతుందని ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చినవారు అవుతారని అంటున్నారు. ఇసుక రవాణా ఇందిరమ్మ ఇళ్లకు సక్రమంగా జరగాలి. జక్కు స్వప్న ఇందిరమ్మ గృహ లబ్ధిదారు పసర పదే పదే అటవీ అధికారులు అంతరాయం కలిగిస్తుండడం వల్ల ఇసుక రవాణా నిలిచిపోవడం వల్ల ఇంటి నిర్మాణ పనులు ఆగిపోతున్నాయని తాపీ వర్కర్లు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలోపు ఇంటి పనులు పూర్తి చేద్దాం అనుకుంటే తరచూ అటవీ అధికారుల నిర్వాకం వల్ల ఇసుక రవాణా సక్రమంగా లేకపోవడం వల్ల పనులు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయి. ఇది మంత్రితోనే సాధ్యం సీతక్క జోక్యం చేసుకొని పరిస్థితిలను చక్కదిద్దాలని కోరుకుంటున్నాం. లేకపోతే ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించుకోలేని పరిస్థితులు తలెత్తుతాయి.

# ములుగు వార్త

# ఆన్‌లైన్‌లోనే పౌర సేవల విచారణ

### కాగిత రహిత విధానానికి శ్రీకారం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన ఆన్‌లైన్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని ఆర్డీవో ఎన్. వెంకటేష్ తెలిపారు. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, విచారణ, నివేదికల సమర్పణ మొత్తం ఆన్‌లైన్‌లోనే కొనసాగనుందని వెల్లడించారు. కాగిత రహిత విధానం అమలుతో సేవలు సమయానికి అందడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆదాయం ధ్రువీకరణ పత్రం సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాల సేవలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ములుగు కలెక్టరేట్‌లో గ్రామ పాలనాధికారులకు (జీపీవో) మీసేవ మొబైల్ యాప్ వినియోగంపై ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ ఇచ్చారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేసిన వెంటనే అది జీపీవో లాగిన్‌లోకి వెళ్లి, అక్కడి నుండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్‌లకు దశలవారీగా చేరుతుంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు ఆన్‌లైన్‌లో పర్యవేక్షణ చేస్తుంటారు. ఇప్పటికే పలుచోట్ల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనట్లు దేవేందర్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అన్ని మండలాల జీపీవోలు, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం

### తెలంగాణ ఎంఎస్ఎంఈ పాలసీపై అవగాహన సదస్సు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, తెలంగాణ ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) పాలసీపై ఒకరోజు అవగాహన కార్యక్రమం గురువారం ములుగు మండల సమాఖ్య భవన్‌లో నిర్వహించినట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ. సిద్దార్థ రెడ్డి తెలిపారు. ర్యాంప్-ఇడిసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి ద్వారా విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యమన్నారు. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ఎంఎస్ఎంఈల పాత్రను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్ఎంఈలుగా రూపాంతరం చేయడానికి ఎండ్‌టుఎండ్ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాంతంలో సమానంగా పరిశ్రమలు అభివృద్ధి చెందేలా ఎంఎస్ఎంఈల సంఖ్యను పెంచడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఈడీసీ మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ భూక్య శ్రీకాంత్, ఏపీఎం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం పనులు వేగవంతం చేయాలి.

### కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశం.



ములుగు: ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఇంచర్ల శివారు ఎర్రిగట్టమ్మ వద్ద నిర్మాణంలో ఉన్న భవనాన్ని ఆయన పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. పరిశీలనలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డీఈ లింగారెడ్డి, గుత్తేదారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై ముందస్తు కసరత్తు

ట్రాఫిక్,భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ సుధీర్ రామనాథ్.







**మంగపేట ప్రభాతవార్త,** రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా స్నానాలు చేయేందుకు ముందస్తు భద్రతా ఏర్పాట్లపై ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ సమీక్ష నిర్వహించారు. మంగపేట మండలంలోని చుంచుపల్లి, పోదుమూరు ఘాట్‌లతో పాటు ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం, ముళ్లకట్ట పుష్కర ఘాట్‌లను గురువారం ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఘాట్‌ల వద్ద మౌలిక సదుపాయాల పరిశీల పుష్కర స్నాన ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేయాల్సిన స్నాన గట్టాలు, భక్తుల రాకపోకలు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. నదీ తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక ప్రణాళిగతంలో నిర్వహించిన జాతరల సమయంలో అమలు చేసిన ట్రాఫిక్, పార్కింగ్ విధానాలపై సంబంధిత పోలీసు మరియు ఇతర శాఖల అధికారులతో చర్చించారు. పుష్కరాల సమయంలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలుస్నాన ఘాట్‌ల వద్ద ప్రత్యేక భద్రతా బందోబస్తు, సీసీ కెమెరాల ఏర్పాటు, లైఫ్ గార్డుల నియామకం, ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర భద్రతా ప్రణాళిక అమలు చేసి భక్తులు సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వెల్లడించారు.గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు కసరత్తు ప్రారంభించిందని తెలిపారు.

## మల్లంపల్లిలో డిగ్రీ విద్యార్థుల ఎక్స్‌పోజర్ విజిట్.

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన.



**మల్లంపల్లి,ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ విద్యార్థులకు ఎక్స్‌పోజర్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వం మరియు హైదరాబాద్‌లోని నేషనల్ గ్రీన్ క్రాప్స్ సహకారంతో డి ఆర్ డి ఏ ఎస్ బి ఎం విభాగం ఈ క్షేత్రస్థాయి అధ్యయన పర్యటనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రామంలో జరుగుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ విధానం, వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, ప్లాస్టిక్ వ్యర్థాల వర్గీకరణ, నర్సరీల నిర్వహణ, గ్రామ పంచాయతీ బాధ్యతలు మరియు పర్యావరణ పరిరక్షణలో గ్రామస్థాయి చర్యల గురించి అధికారులు వివరించారు. విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, హ్యాండ్‌ఆన్ అనుభవంతో కంపోస్ట్ తయారీ విధానాన్ని నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి పోలు రాజు విద్యార్థులకు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. గ్రామంలో అమలు చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలను కూడా విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతులను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు ఉపయోగకరమైన అనుభవం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ షర్పున్నిషా, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్ కుమార్, ఏ పి ఓ సునీత (మల్లంపల్లి), ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె. సరిత, డాక్టర్ సూర్య కిరణ్, నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జన సంద్రమైన రాజుపేట.

భక్తుల్లో పూనకాలు. వైభవంగా నాగులమ్మ మహా జాతర.

భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం.





**మంగపేట మార్చి5, ప్రభాత వార్త.** మంగపేట మండలంలో ని రాజుపేట సెంటర్ లో వనదేవత కు నాగులమ్మ కుఎదురుకొలు మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర మూడో రోజు రోజు గురువారం రోజున పూజారులు వడ్డెలు పాలమాకు వొర్రె వొద్ద కంకవనానికి పూజలు చేసి సాయంత్రం రాజుపేట సెంటర్ నందు నాగులమ్మ అమ్మవారితో ఎదురుకోలు జరిపారు.ఎదురుకొలు చూడటానికి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదిలాబాద్ కు చెందిన ఆదివాసీ గుస్సాడి నృత్యం,తూర్పు గోదావరి జిల్లా చింతూరు గ్రామానికి చెందిన ఆదివాసీ ధింసా నృత్యం జాతరలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.రాత్రి 12:05 నిమిషాలకు నాగులమ్మ పగిడిద్ద రాజు ల కళ్యాణ మహోత్సవం ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు.అనంతరం 3 గంటలకు లోక కళ్యాణార్థం బాడిశ రామకృష్ణ స్వామిజీ అగ్నిగుండంలో నడవడం జరుగనున్నది.ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపారావు,ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

ములుగు ఏడిఈ వేణుగోపాల్.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి మండలంలో నిర్వహిస్తున్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం మల్లంపల్లి ఎస్ఎస్ పరిధిలోని 136 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న సమస్యలను ములుగు ఏడిఈ వేణుగోపాల్ పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన లూస్ లైన్లను సరిచేసి, రీయర్తింగ్ పనులను నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడి, వ్యవసాయ మోటార్లకు విధిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. అలాగే సాంక్షన్ లేని మోటార్లకు కొత్త డీడీలు తీసుకొని చట్టబద్ధంగా విద్యుత్ వినియోగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఈ వెంకటేష్, లైన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, లైన్మెన్ జాఫర్, అసిస్టెంట్ లైన్మెన్ శివశంకర్ పాల్గొన్నారు.

## ఏ ఐ టి టి పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి.

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 5:** తెలంగాణ ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ కమిషనరేట్ ఆధ్వర్యంలో సి టి ఎస్ పద్ధతిలో నిర్వహించే ఏఐటీటి పరీక్ష కు ప్రైవేట్ అభ్యర్థులుగా హాజరు కావడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 23 26 నుండి 15 3 26 వరకు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్( అప్రెంటిషిప్) ఐటిఐ బాయ్స్ క్యాంపస్ వరంగల్ నందు స్వీకరించబడునని ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్ ఎస్ స్సి ఉత్తీర్ణులై ఉండి 21 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా అభ్యర్థులు ఎన్ టి సి (నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్) అవకాశం కలదని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ ఏటూర్ నాగారంనుసంప్రదించగలరని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే క్రీడల్లో బంగారు పతకం ప్రైజ్ మనీ సాధించిన విద్యార్థులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 5 :



రాష్ట్రస్థాయి కరాటే క్రీడల్లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వసంత విశాల్ సాయి, జునుగరి రాకేష్ లు బంగారు పతకాలు సాధించారు. 8వ స్టేట్ లెవెల్ షాన్ ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలో జరిగిన పోటీలలో సీనియర్ విభాగంలో విశాల్ సాయి విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు కప్పు మెడల్ మనీ ప్రైస్ సాధించాడు. జూనియర్ విభాగంలో రాకేష్ గోల్డ్ మెడల్ సాధించాడు. వీరిని కరాటే మాస్టర్ ఎండి అబ్బు ఎండి. హుస్సేన్ శాలువాలతో సన్మానించారు గోల్డ్ మెడల్ సాధించిన విశాల్ ,రాకేష్ లను ఎంఈఓ మల్లయ్య ,ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు, పి.ఈ. టి. పద్మశ్రీ, ఉపాధ్యాయులు సుమన్, రాజన్న, నాగరాజు, రమాదేవి , శ్రవణ్ కుమార్, వెంకటరమణ తదితరులు ప్రశంస పత్రాలు ఇచ్చి సన్మానం చేసి విద్యార్థులను అభినందించారు.

# జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ తో భేటీ అయిన ఆర్టిసి ఎండి

**మార్చి 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

శుక్రవారం హైదరాబాద్ రాజ్ భవన్ రోడ్ లో ఉన్న దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సమక్షంలో ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ఎస్టీ కమిషన్ హియరింగ్ నిర్వహించడం జరిగింది. ఈ హియరింగ్ కు టిజిఎస్ ఆర్టిసి , వి సి !! ఎండి నాగిరెడ్డి, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషా దేవి, మరియు టీజీఎస్ ఆర్టిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ , కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , రంగారెడ్డి రీజినల్ ప్రెసిడెంట్ సూర్య నాయక్ , తాళ్ల కొమురయ్య లతో పాటు పిటిషన్ దారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్



ఎస్టీ కమిషన్ మెంబర్ మాట్లాడుతూ పిటిషన్ దారుల దరఖాస్తులను పరిశీలించి మా దృష్టికి వచ్చిన పిటిషన్లను మీ దృష్టికి తీసుకు వస్తున్న, అన్ని పిటిషన్ దారుల దరఖాస్తులను మానవత దృక్పథంతో పరిశీలించి బాధితులకు న్యాయం చేయండి అని కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా వీసీ అండ్ ఎండి నాగిరెడ్డి మాట్లాడుతూ మీ దగ్గర నుండి నాకు అందినటువంటి దరఖాస్తులపై తప్పకుండా తగు న్యాయపరమైన పరిష్కార మార్గాలతో పిటిషన్ దార్లకు అవకాశాలు కలిగిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ రాజయ్య నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై మేనేజ్మెంట్ మాకు సహకరిస్తుంది. అయినప్పటికీ ఉద్యోగులకు సంబంధించి కొన్ని తప్పు ఒప్పులు జరుగుతూ ఉంటాయి, మేనేజ్మెంట్ అలాంటి ఉద్యోగుల పట్ల మానవత దృక్పథంతో ఉద్యోగుల జీవితాలను నిలబెట్టాల్సిన అవసరం ఉంది అని కమిషన్ ద్వారా మేనేజ్మెంట్కు తెలియజేయడం జరిగింది.

## ఎస్సీ,ఎస్టీ వర్గాల కోసం ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

**కాజిపేట్ మార్చి05(ప్రభాత వార్త)**




నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియంఎంటర్ప్రైజెస్(నిఎంఎస్ఎంఈ)ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఎంఎస్ఎంఈ పనితీరును పెంచడం,వేగవంతం చేయడం(ఆర్ఏఎంపి) కార్యక్రమం కింద ఈ.డి.సి టీమ్ హనుమకొండ ద్వారా ఎస్సీ,ఎస్టీ వర్గాల కోసం ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఎస్సీ/ఎస్టీ వర్గాలకు అందుబాటులో ఉన్న కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్(జిఎం) నవీన్ కుమార్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్.డి.ఎం)మహేందర్,ఈడిసి,మేనేజర్ భరత్,ఈడిసి,అసిస్టెంట్ మేనేజర్,కిరణ్ ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు, ఇల్లందుల రాజేష్ ఖన్నా, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వైస్ చైర్మన్,దబెట.రమేష్,అర్షం ఆశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఎస్సీ/ఎస్టీ వర్గాలకు అందుబాటులో ఉన్న వ్యాపార అవకాశాలు,ఆర్థిక సహాయ పథకాలు, బ్యాంకు రుణాలు, పారిశ్రామిక రంగంలో ఎదగడానికి అవసరమైన మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాకు చెందిన సుమారు 25 మంది ఎస్సీ/ఎస్టీ ఆశావహ ప్రస్తుత పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.పాల్గొన్న వారు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు తమ సందేహాలను నిపుణులతో చర్చించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఎస్సీ/ఎస్టీ వర్గాల పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం లభించిందని నిర్వాహకులు తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలి

### మాజీ మంత్రి గుండె విజయరామరావు

**ధర్మసాగర్ మార్చి 5 (ప్రభాతవార్త ):**




అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని మాజీ మంత్రి గుండె విజయ రామరావు అన్నారు. గురువారం బిజెపి ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల్ ఎంపీడీవో అనిల్ కుమార్ ని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ రామారావు మాట్లాడుతూ ఏమిలేని కూలీనాలి చేస్తువున్నా నిజమైన పెదలను గుర్తించి అర్హులైన పేదలకు ఇండ్లను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు భైరపాక కుమార్ ఉపాధ్యక్షుడు మొరే రాజేందర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు గాజ శ్యామ్, సీనియర్ నాయకుడు పెరుమాండ్ల అమరేందర్ రెడ్డి,కిసాన్ మోర్చా నాయకుడు దుస్సా రాములు,మండల్ జి.ఎస్ సాయం సందీప్ భీంరెడ్డి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నరు.

## కొమ్మాల గుట్టపై అగ్నిప్రమాదం

### వాలంటీర్ల సాహసంతో పెద్ద ప్రమాదం తప్పింది

**గీసుగొండ, ప్రభాతవార్త:**



గీసుకొండ, వరంగల్ జిల్లా ప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి గుట్ట వద్ద గురువారం అగ్నిప్రమాదం సంభవించి కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. జాతర సందర్భంగా గుట్ట పరిసరాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. అయితే జాతరకు సేవలందిస్తున్న వాలంటీర్లు వెంటనే అప్రమత్తమై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముందుకు వచ్చారు. బకెట్లలో నీటిని తీసుకువచ్చి మంటలపై పోస్తూ అగ్నిని ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మార్వో, ఎస్సై కుమార్, ఫైర్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అగ్నిని పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ముఖ్యంగా బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. వారి తక్షణ స్పందనతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాలంటీర్లు చూపిన సేవాభావం, చాకచక్యం ప్రశంసనీయమని పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

## పారిశుద్ధ పనులు ముమ్మారం

### కార్పొరేటర్,మునిగాల.సరోజన,కరుణాకర్

**కాజిపేట్ మార్చి05(ప్రభాత వార్త)**



జి.డబ్ల్యూ.ఎం.సి 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామం లో కార్పొరేటర్, మునిగాల. సరోజన,కరుణాకర్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా పక్కా సీసీ డ్రైనేజీల నిర్మాణాలు, గ్రామంలో అపరిశుభ్రత చోటు చేసుకోకుండా ఇంటింటికీ తడి,పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టలను పంపిణీ పరిశుద్ధ పనులుచేపట్టారు.గ్రామంలో నుండి హైదరాబాద్ రోడ్ కి ఇరువైపులా వెళ్లే దారి లో ముండ్ల కంప చెట్లు తొలగించారు. ఊర చెరువు కాలువ, మోరిలు శుభ్రం జెసిబి సహాయంతో చేయించారు. కార్పొరేటర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ రమణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జె ఎస్ ఆర్

**భీమదేవరపల్లి: మార్చి 5 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రజా జ్యోతి సీనియర్ రిపోర్టర్ ఎర్రబెల్లి వెంకట రమణ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. వారు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అని,రమణ రెడ్డి మృతి పత్రిక రంగానికి తీరని లోటని వారి ఆత్మ కి శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొల్లపల్లి వీరాచారి,నరసింహ రెడ్డి,నరేందర్ రెడ్డి,శివ,ఆంజనేయులు,రజనీకాంత్, కోల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## సీఎం కప్ రాష్ట్రస్థాయి ఉషు లో పతకాలు

**ధర్మసాగర్ మార్చి 5( ప్రభాతవార్త ):**



సీఎం కప్ 2025 26రాష్ట్ర స్థాయి పోటీలలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జడ్పీహెచ్ఎస్ సాయి పేట విద్యార్థిని విద్యార్థులు ఉషు గేమ్ లో పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన వారిలో ఆలేటి నందీశ్వరి సిల్వర్ మెడల్, సోంపల్లి అర్జున్ బ్రాంజ్ మెడల్ సాధించారు దుర్గాంజలి కొన్నె అక్షయ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వీరంతా కిజామీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందారు. మెడల్స్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులను జెడ్ పి హెచ్ ఎస్ సాయి పేట ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు కిజామి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఉషు కోచ్ మాస్టర్ గుడికందుల ధనరాజ్, కోచ్ కం మేనేజర్స్ పోలుమారి ప్రపుల్ల కుమార్ అడాలి లక్ష్మి ృ దామెర మేరీ అభినందించారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు

**కాజిపేట్ మార్చి05(ప్రభాత వార్త)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు, వారితో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి

### పరామర్శించిన కౌన్సిలర్ పూర్ణ చారి

### బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

**పరకాల మార్చి 5 (ప్రభాత వార్త )**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన యాట నాగరాణి అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందింది. ఆమెకు ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి గురువారం ఆమె ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. చిన్నపిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, బీజేపీ నాయకులు దార్నానారాయణదాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాలానికి అనుగుణంగా వ్యవసాయం లో మార్పులు చేయాలి

**రైతులకు సాంకేతిక పనిముట్లు అవసరం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటి మార్చి5 ప్రభాతవార్త

రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య, విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ !! హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్డిపిఎస్) పై కిసాన్ మేళా కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు .ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాంగ వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి



రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023-2025 సంవత్సరాల మధ్య కాలంలో నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు, ఫలితాలను ప్రతిబింబించే సిడిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితుల మార్పులకు అనుగుణంగా నూతన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేయాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శాస్త్రీయ సేవలు, శిక్షణలు, సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాస్త్రవేత్తల సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ పంట మార్పిడి పద్ధతిని అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి రవినధర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మల, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగపాణి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

## జడ సతీష్ కుటుంబానికి బిజెపి అండగా ఉంటుంది

**వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

వర్ధన్నపేట/మార్చి 05 ప్రభాత వార్త



బిజెపి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి, కట్రియాల గ్రామానికి చెందిన జడ సతీష్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పేర్కొన్నారు. గురువారం కట్రియాల గ్రామంలోని సతీష్ నివాసానికి వెళ్లిన గంట రవికుమార్ ఇతర ముఖ్య నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. బిజెపి పార్టీ బలోపేతం కోసం సతీష్ అహర్నిశలు కృషి చేశారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని రవికుమార్ అన్నారు. సతీష్ కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్ పాల్గొన్నారు. వీరితో పాటు బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, కట్రియాల గ్రామ సర్పంచ్ సుల్తాన్ రమ్య రాజు, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నాయకులు అడప రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ నాంపల్లి కుమార్ రాజా, మండల నాయకులు బండారు ప్రశాంత్, నాగరాజు, చెంగల చిరంజీవి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సందర్శించిన అధికారులు

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఆర్డీఓ టీ. సుమ సందర్శించారు. ఆమెతో పాటు రిటైర్డ్ ఆర్డీఓ మన్నెం ప్రభాకర్, తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీపీఓలు ఈ. రవికుమార్, జి. రాజు కూడా పాల్గొన్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన అధికారులు జాతర ఏర్పాట్లపై ఆలయ నిర్వాహకులతో చర్చించారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచనలు చేశారు.

## నాగెల్లి సురేష్ చిత్రపటానికి నివాళులర్పించిన ఈగ మల్లేశం

వర్ధన్నపేట/మార్చి 05 ప్రభాత వార్త

నాగెల్లి సురేష్ దశదినకర్మ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ!! చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొని సురేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన నాగెల్లి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొని సురేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ఖాదీ !! చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం , మాట్లాడుతూ సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ మేయర్ కక్కే సారయ్య, గాడిపల్లి హరిబాబు, రాజు, భాను, రమేష్, శ్రీను, రంజిత్, శ్రీరామ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై సన్నాహక సమావేశం

గీసుగొండ, మార్చి 5 ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 6 నుంచి 15 వరకు నిర్వహించనున్న 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య, పరిపాలనా సంస్కరణల కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గీసుకొండలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు. సమావేశంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పూడికతీత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, పారిశుధ్య కార్మికుల సన్మానం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో సమావేశానికి హాజరై ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## మహిళా సంఘాలకు ఉచిత బీమా నమోదు చేసుకోవాలి

**ప్రమాద మరణానికి రూ.10 లక్షలు**

**సహజ మరణానికి రూ.2 లక్షల బీమా**

గీసుగొండ ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు ఉచిత బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు మండల సమైక్య సమావేశంలో ఏపీఎం ముక్కెర ఈశ్వర్ తెలిపారు. ఈ పథకం కింద ప్రమాదవశాత్తు మరణించి నట్లయితే రూ.10 లక్షల ప్రమాద బీమా, సహజ మరణం సంభవించినట్లయితే లోన్ బీమా కింద రూ.2 లక్షలు అందజేయబడతాయని పేర్కొన్నారు. ఈ పథకం 14 మార్చి 2024 నుంచి అమలులో ఉన్నదని తెలిపారు. మండలంలోని మహిళలు ఎవరైనా ప్రమాదవశాత్తు లేదా సహజ మరణం చెందిన సందర్భాల్లో బీమా ప్రయోజనం పొందాలంటే ఇప్పటికైనా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. గ్రామ సంఘాల మహిళలు, వివోఏలు మహిళా సంఘాలకు సమాచారం చేరవేసి అర్హులైన మహిళలను వెంటనే పూర్తి వివరాలతో నమోదు చేయించాలని ఏపీఎం ఈశ్వర్ పిలుపునిచ్చారు.

## నేడు ఇల్లంద రైతు వేదికలో పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రత్యక్ష ప్రసారంప్రసారం

**రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో విజయకుమార్ పిలుపు**

వర్ధన్నపేట/మార్చి 05 ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పోస్ట్ బడ్జెట్ వెబినార్ – 2026 కార్యక్రమాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన అనే ప్రధానాంశంతో నిర్వహించే ఈ వెబినార్‌ను రైతులు వీక్షించేలా శుక్రవారం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కేంద్ర మంత్రులు, వ్యవసాయ రంగ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయాభివృద్ధి, నూతన ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ వ్యూహాలపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ వెబినార్‌లో భారత్ విస్తార్ పథకం కింద వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు ఏఐ ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వినియోగంపై అవగాహన కల్పించనున్నారు. అలాగే కొబ్బరి సాగు ప్రోత్సాహం, జీడిపప్పు, కోకో, బాదం, వాల్‌నట్ , పైన్ నట్ వంటి పంటల అభివృద్ధి వ్యూహాలపై చర్చించనున్నారు. వీటితో పాటు అగ్రో ఫారెస్ట్రీలో భాగంగా శ్రీగంధం, అగర్వుడ్ సాగుకు అందుతున్న ప్రోత్సాహకాలను వివరించనున్నారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం మార్చి 6వ తేదీ (శుక్రవారం) ఉదయం 9:30 గంటలకు వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ రైతు వేదికలో ప్రారంభమవుతుంది. కావున మండలంలోని రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, కేంద్ర ప్రభుత్వ పథకాలు, తాజా సాగు విధానాలపై అవగాహన పెంచుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్ కోరారు.

# నేటి నుండే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతీఒక్కరిని భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారంజిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మున్సిపల్ శాఖ అధికారులు, వార్డు అధికారులు, పట్టణ ప్రణాళిక అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఐదు దశల్లో చేపట్టాలని నిర్ణయించిందన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా ఈనెల 6 నుంచి 15వ తేదీవరకు పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ దస్త్రాల క్లియరెన్స్, ఆరోగ్యం, సంక్షేమం, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, పరిశుభ్రతపై అవగాహన, రికార్డుల నిర్వహణ, అక్రమ హోర్డింగుల గుర్తింపు, వాటి తొలగింపు, ఫాగింగ్, తడి, పొడి చెత్త సేకరణ, 5కె రన్ ఉద్యానవనాల శుభ్రత, పూడిక తొలగింపు, ఆహార భద్రతపై హోటళ్లలో తనిఖీ, ఫ్రైడే డ్రైడే పనుల నిర్వహణ వంటి వివిధ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని అధిక ప్రాధాన్యతతో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఎటువంటి సమస్య తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.



# జనగామ వార్త



## అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీచేసిన సర్పంచ్



**బచ్చన్నపేట, మార్చి 5 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని నక్కవాణిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీకేంద్రాన్ని సర్పంచ్ పోతుల వెంకట్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం, మెనూప్రకారం పౌష్టికాహారం అందుతున్న విధానం, రికార్డుల నిర్వహణను ఆయన పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని, హాజరుశాతం పెంచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని టీచర్‌కు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కేంద్రం నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు.

# విద్యకు ప్రభుత్వం పెద్దపీట

**- చిత్తశుద్ధితో పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**





ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్ని పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపైన అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఈఓలతో కలెక్టర్ గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని ఫైల్‌లను క్లియర్ చేయాలన్నారు. ఈ ఆఫీస్ నిర్వహణ ఉండాలన్నారు. టాయిలెట్, వాష్ రూమ్ పరిశుభ్రంగా పెట్టాలని, మున్సిపల్ వాళ్ళతో సమన్వయం చేసుకొని పాఠశాల ఆవరణ అంతా ఎలాంటి చెత్తచెదారం లేకుండా చూడాలన్నారు. కిచెన్‌గది కూడా నీట్‌గా పెట్టాలని, పిచ్చి మొక్కలని తొలగించాలన్నారు. తాగునీటి సరఫరాకి సంబందించిన మైనర్ రిపేర్‌లు ఉంటే చేపించుకోవాలన్నారు. విద్యకి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని, విద్యార్థులు మంచి వాతావరణంలో విద్యను అభ్యసించేలా పరిస్థితులు ఉండాలన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి




**చిల్పూర్, మార్చి 5 ప్రభాతవార్త :**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు కేసిరెడ్డి రాకేష్‌రెడ్డి తెలిపారు. చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల విద్యార్థలకు కేసిరెడ్డి రాకేష్‌రెడ్డి పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో కూడిన చదివే అనుకున్న లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుందని అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, జనగామ యాదగిరి, ఇల్లందుల సుదర్శన్, మల్కాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు వెన్నం మాధవరెడ్డి, అలుగు అశోక్, రవి యాదవ్, ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీయోజన ప్రచార రథం ప్రారంభం

**జనగామ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :**




దేశంలో ఒక కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడానికి పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్‌టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరోస్థాయికి తేవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ప్రచార రథాన్ని కలెక్టర్ జండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ 3కిలోవాట్ల పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతోపాటు ప్రతీనెలా రూ.2వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విద్యుత్ ఎస్ ఈ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వెలుగులు నింపడమే లక్ష్యం

**కొడకండ్ల, మార్చి 5 ప్రభాతవార్త :**



కొడకండ్ల మండలకేంద్రంలో అన్ని వీధులలోని వీధిదీపాలు వెలిగేలాచేసి గ్రామంలో వెలుగులు నింపడమే మా లక్ష్యమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. పట్టణంలో దీర్ఘకాలంగా వెలుగకుండా ఉన్న సెంట్రల్ లైటింగ్, వీధిదీపాలను స్పెషల్ డ్రైవ్ ద్వారా రెస్పర్లను కొత్తవి ఏర్పాటు చేయడం, నూతన లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రణాళికా బద్ధంగా గ్రామాల్లో అవసరమైన అన్నిపనులను స్థానిక ఎమ్మెల్యే యశ్వస్వినిరెడ్డి సహకారంతో చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్న, వార్డ్ సభ్యులు కోటరాజు, సరోజన, పద్మసాయి, అండాలు వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ధృఢసంకల్పంతో అనుకున్నది సాధిస్తారు

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్**

**జనగామ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :**



దివ్యాంగులు ధృఢసంకల్పంతో అనుకున్నది సాధించి పట్టుదలతో పనిచేస్తారని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అన్నారు. గురువారం డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (డీఏఇడబ్ల్యుఎ జనగామ జిల్లా) జనగామ జిల్లాలో2026 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు ధృఢసంకల్పంతో అనుకున్నది సాధిస్తారని, విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ పట్టుదలతో పనిచేస్తారన్నారు. ఈసందర్భంగా తమవంతు సహాయ సహకారాన్ని, ప్రోత్సాహాన్ని వారికి అందిస్తామని చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారు. ఈప్రతిభావంతులు అందరికీ ఆదర్శనీయమని అధ్యాపకులు రత్నాకర్ వారిని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా డీఏఇడబ్ల్యుఎ సంఘం అధ్యక్షులు సయ్యద్ మునవ్వర్‌పాషా, కార్యదర్శి కొలిపాక యాదగిరి, కోశాధికారి డాక్టర్ కె.సుధాకర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రాభల్యాన్ని సంతరించుకుంటున్న కొమ్మాల జాతర

## -గిర్నిబావి కేంద్రంగా ప్రభావితం చేస్తున్న రాజకీయ ప్రభబండ్లు






నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త

గిరిజనులకు ఆరాధ్యదైవమైన కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర రాను రాను రాజకీయ ప్రాభల్యాన్ని సంతరించుకుంటుందని చెప్పడంలో ఆశ్చర్యం ఏమిలేదు. మన తాత ముత్తాతలు ఉన్న రోజుల్లో జాతరను ఎంతో పవిత్రంగా కలిచి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకొని ప్రశాంతంగా ఉండే వారు ప్రతి సంవత్సరం హోలీ సందర్భంగా ప్రారంభమయ్యే జాతర రోజు ప్రభబండ్లు కట్టేవారు. నాటి ప్రభబండ్లకు నేటి ప్రభబండ్లకు చాలా తేడా కనిపిస్తుంది. నాడు కట్టిన ప్రభబండ్లపై ఏనుగు, గుర్రం, తదితర జంతువుల ఆకారాలతో కూడిన బండ్లను కట్టుకొని గుడిచుట్టు ప్రదిక్షణలు చేసి మొక్కులు తీర్చుకునే వారు రాను రాను ఈ జాతర ఆచార సంప్రదాయాలు మారుతూ వస్తున్నాయి. నర్సంపేట డివిజన్‌లోని పలు మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో గిరిజనులు ఈ జాతరకు కాలి నడకన ఎడ్ల బండ్లలో వచ్చేవారు.

పూర్వం కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి దుగ్గొండి మండలం తిమ్మంపేటలో ఉండే వాడని ఇక్కడ గ్రామస్తులు ఆలయం చుట్టు అశుభ్రత పాటించడం వల్ల అలిగిన నర్సింహస్వామి గీసుగొండ మండలం కొమ్మాల గ్రామ సమీపంలో ఉన్న కొండల మధ్య నిలిచినట్లు పూర్వికులు చెబుతున్నారు. కొమ్మాల జాతర అంటే నర్సంపేట ప్రాంతం నుంచే అధికంగా భక్తులు తరలి వెళుతుంటారు. ఈ క్రమంలో నర్సంపేట ప్రాంతం నుంచి వచ్చే ప్రభబండ్లు మొదట తిమ్మంపేట గ్రామంలో ఉన్న గుడిచుట్టు ప్రదిక్షణలు చేసి కొమ్మాలకు బయల్దేరే వారు. నాడు ఎంతో సంబరంగా ఎడ్ల బండ్లపై కొమ్మాలకు పోయి రెండు మూడు రోజులు అక్కడే బస చేసి మొక్కులు తీర్చుకొని వచ్చేవారు. అలాంటిది కాల క్రమేణా ఈ జాతరకు రాజకీయ రంగు పులుముకుంది.

1990కి పూర్వం కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ మధ్య ఉన్న వైరుధ్యాలను దృష్టిలో పెట్టుకొని జాతరలో తమ ఆదిపత్యాన్ని నిరూపించుకునేందుకు ఎడ్లబండ్లపై పార్టీల జెండాలతో వచ్చేవారు. 1994 తర్వాత తెలుగు దేశం పార్టీ ప్రాభల్యం పెరగడంతో పసుపు, ఎరుపు, పచ్చరంగుల ప్రభబండ్లు దర్శనమిచ్చేవి. 2014 వరకు మూడు పార్టీల మధ్య హోరాహోరీగా ప్రభబండ్ల ర్యాలీలు జరిగేవి ప్రత్యేక తెలంగాణ ఏర్పడి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు, టీడీపీ పార్టీల ప్రాభల్యం తగ్గడంతో ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు ఛాలంజ్‌గా తీసుకొని ప్రభబండ్లు కట్టేవారు.

కొమ్మాల జాతర అనగానే కొండా మురళి ప్రభబండి మొదటిగా వచ్చి ప్రతి సంవత్సరం పూజలు నిర్వహించే వారు. కొన్ని సంవత్సరాల తర్వాత నర్సంపేట నియోజకవర్గ రాజకీయ పార్టీలు జాతరలో ప్రభబండ్ల రూపంలో తమ ఆదిపత్యాన్ని నిరూపించుకోవడం కోసం ఆరాటాలు పడుతున్నారు. కొమ్మాల జాతరకు పరకాల నియోజకవర్గం, వరంగల్ తూర్పు నియోజకవర్గం నర్సంపేట నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో ప్రభబండ్లు వస్తుంటాయి. ఎడ్ల బండ్లపై భారీ ఎత్తున్న కట్టెలు, ఇనుప బొంగులతో తయారు చేసి ప్రభబండ్లపై పార్టీ జెండాలు కట్టుకొని వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఆయా పార్టీల నాయకులు తమ బల నిరూపన కోసం ప్రభబండ్లు కడుతున్నారు.

ఈ క్రమంలో నర్సంపేట నియోజకవర్గం నుంచి కొమ్మాల జాతరకు వెళ్లాలంటే దుగ్గొండి మండలం గిర్నిబావి కేంద్రంగా ఉంటుంది. ఇక్కడి నుంచి ఆయా పార్టీల బండ్లు పోటీలు పడి ముందుకు సాగే క్రమంలో రాజకీయ గర్షణలు జరిగేవి. కొమ్మాల జాతర వచ్చిందంటే శాంతి భద్రతల పరిరక్షణ పోలీసులకు ఛాలెంజ్‌గా మారుతుంది. గత సంవత్సరం పోలీసులు లాఠీచార్జి చేయాల్సిన పరిస్థితి వచ్చింది.

గత పది సంవత్సరాల నుంచి నర్సంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు ప్రభబండ్లు కడుతుండగా పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభబండ్లను కడుతున్నారు. పోటాపోటీ ప్రభబండ్ల నిర్వాహణలో ఎన్నో సార్లు ఘర్షణ వాతావరణం ఏర్పడిన సందర్భాలు ఉన్నాయి. రాను రాను ఈ జాతర రాజకీయ కోనంలోనే కొనసాగుతుందని చెప్పవచ్చు. గత సంవత్సరం నుంచి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖలు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ఇదిలా ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో గిర్నిబావి కేంద్రంగా పోటా పోటి కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ సంవత్సరం నిర్వహించిన జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రభబండ్లు కదిలిపోగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ప్రభబండ్లు అధిక సంఖ్యలో కదిలాయి. బిజెపి కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సైతం ప్రభబండ్లు కట్టారు. ఏదేమైనప్పటికి ఈ సంవత్సరం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రభబండ్ల జాతర శాంతియుతంగా కొనసాగింది. రాను రాను ప్రభబండ్ల ప్రభావం ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.




## వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్న చైర్మన్ లక్ష్మీరామానంద్



నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థించారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం అనంతరం దేవాలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. నర్సంపేట పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రామాన్ని చెన్నారావుపేటలోనే కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతి



చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త

ప్రస్తుతం నర్సంపేట మండలంలో కొనసాగుతున్న పాత ముగ్దంపురం గ్రామన్ని చెన్నారావుపేట మండలంలో కొనసాగించాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రజా ప్రతినిధులు గురువారం మెమోరాండం అందించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ నను మాన కరుణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గం సమస్యను వివరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం గతంలో చెన్నారావుపేట మండలంలోని ఉండేదన్నారు కొంతమంది రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామస్తుల అభిప్రాయం పంచాయతీ తీర్మానం లేకుండానే ఏకపక్షంగా గ్రామాన్ని విడదీసి నర్సంపేట మండలంలో కలిపారన్నారు చెంతనే ఉన్న చెన్నారావుపేట మండలం గ్రామానికి గ్రామస్తులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు, గ్రామస్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తిరిగి చెన్నారావుపేట మండలంలో కలిసేలా చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టురి లక్ష్మణచారి, జన్ను రమేష్, మాదాసి అనిత రమేష్, పటాన్, హసీనా, ననుమాస రాములు, నాగాపూరి రాజు పాల్గొన్నారు.

## పెన్షన్లు మంజూరు చేయడంలో జాప్యం తగదు



చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త

అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని చెన్నారావుపేట ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అందించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోగత ఐదు సంవత్సరాల నుండి అర్హులైన వికలాంగులు, వితంతువులు వృద్ధులు, పింఛన్ కోసం దరఖాస్తులు చేసిన అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయడం లేదు అన్నారు, అలాగే ఉపాధి హామీ జరిగే గ్రామాలలో వారికి కనీస సౌకర్యాలు టెంటు, వాటర్, మెడికల్ కిట్లు, ఒఆర్ఎస్ , ప్యాకెట్లు అందించాలన్నారు, ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్నందున వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి డబ్బులు వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలన్నారు. నూతన జాబు కార్డులు మంజూరు చేయాలన్నారు, గ్రామాల అభివృద్ధి కోసం సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ, వీధిలైట్లు, దోమల మందు పిచికారి చేయించాలన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్య పేట గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మండల రవిరూప దంపతుల కుమారుడు రోహిత్-క్రితికల వివాహ వేడుక గురువారం జరిగింది. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, రంజిత్, కంది క్రిష్ణ చైతన్య, వీరా సింగ్ రవి నాయక్, మాజీ సర్పంచ్ మజ్జిక రాంబాబు, మండల ఉపాధ్యక్షుడు మల్లా రెడ్డి, బుల్లూరి నరేందర్ రెడ్డి అందే వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప సర్పంచ్ బండి హరీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఆయా గ్రామాల అధ్యక్షులు కొమురయ్య, తిరుపతి రెడ్డి, రవి నాయక్, మాజీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలను గురువారం పరిశీలించారు. ముందుగా రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే ఉచిత విద్యా మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సమయపాలన తప్పకుండ పాటించాలన్నారు. ఉపాధ్యాయులకు పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు సుభాషిణి, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు నూతన కార్మిక చట్టాల పై అవగాహన కార్యక్రమం

**భూపాలపల్లి, మార్చి 05, ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు నూతన కార్మిక చట్టాలపై జిఎం కార్యాలయంలో అవగాహన కార్యక్రమం గురువారం సివిల్ ఆఫీస్ ప్రాంగణంలో.. లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నాగేశు కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశమై నూతన కార్మిక చట్టాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్మిక చట్టాల ముఖ్యాంశాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కార్మిక చరిత్రలో నూతన కార్మిక కోడ్ల అమలుతో కొత్త దశ ప్రారంభమైందన్నారు. కార్మిక సంక్షేమం, భద్రత, కనీస వేతనాలు మరియు గౌరవప్రదమైన జీవన విధానానికి ఈ చట్టాల పెద్దపీట వేస్తాయని తెలిపారు. అన్ని రంగాలలో కనీస వేతనాలు అమలులోకి వస్తాయని, ప్రతి ఉద్యోగికి జీతం, విధులు, పనివేళలు మరియు హక్కులను



వివరించే నియామక పత్రం తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. యాజమాన్యం తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని చెప్పారు. వేతనాల చెల్లింపులో ఆలస్యం జరిగితే జరిమానాలు విధించే నిబంధనలు ఉన్నాయని, లింగభేదం లేకుండా అన్ని ఉద్యోగులకు సమాన వేతనాలు మరియు అర్హత ఉన్న వారందరికీ బోనస్ అందే విధంగా నిబంధనలు అమల్లో ఉన్నాయని తెలిపారు. పని గంటల విషయంలో రోజుకు 8 గంటలు మరియు వారానికి 48 గంటల పని సమయం కొనసాగుతుందని, ఓవర్టైమ్ పనికి సాధారణ వేతనానికి రెండింతలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ప్రయాణ సమయంలో జరిగే ప్రమాదాలను నిర్దిష్ట పరిస్థితులలో పని ప్రదేశ ప్రమాదాలుగా పరిగణించే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. దీనికి 40 లక్షల వరకు ప్రమాధ భీమా సౌకర్యాన్ని సింగరేణి సంస్థ చోరువతో వివిధ బ్యాకులతో ఒప్పంధం చేసుకుందని ఆయన తెలిపారు. 40 సంవత్సరాల పైబడిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏ జి ఎం సివిల్ వి. రవికుమార్, డి వై ఎస్ ఈ అశోక్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ పి. శ్రావణ్ కుమార్, సివిల్ సూపర్వైజర్స్, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి ఎస్. శ్యాంసుందర్ తెలియజేశారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రంగాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బారసాల

## అక్షరాభ్యాసం,పోషకాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం

## జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి

**మొగుళ్లపల్లి, మార్చి05 , ప్రభాత వార్త:**



మండలంలోని రంగాపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్2 కేంద్రంలో గురవారం జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆధ్వర్యంలో బారసాల మరియు అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాని గ్రామ సర్పంచ్ రేసు మమత ముఖ్య అతిథిగా హాజరయ్యి, మాట్లాడుతూ అంగన్వాడి సేవలను గ్రామములోని లబ్ధిదారులు వినియోగించుకోవాలని, గర్భిణీలు, బాలింతలు పిల్లలు అంగన్వాడి కేంద్రాలలో వచ్చి ఆరోగ్యలక్ష్మీ ౖ భోజనం చేయాలని, అంగన్వాడి కేంద్రంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు, మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ గర్భిణీ మహిళలు మనకి స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లు తినడం, ప్రతిరోజు అంగన్వాడి లో అందించే పాలు, గుడ్డు మరియు భోజనం చేస్తే తల్లి బిడ్డల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తర్వాత ముగ్గురు చిన్నారులకు బారసాల కార్యక్రమము, ఒక పాపకి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసిడియస్ సూపర్వైసర్ రజిత, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్స్, ఆయాలు గర్భిణి స్త్రీలు, బాలింతలు, తల్లులు, గ్రామ పెద్దలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# నూతన మీసేవ సెంటర్ల అభ్యర్థులకు రాత పరీక్ష

**భూపాలపల్లి రూరల్, మార్చి 05, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా యందు నూతన మీ సేవ సెంటర్ల కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు తేది: 29.03.2026 నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము (ఐడీఓసి), జయశంకర్ భూపాలపల్లి యందు వ్రాత పరీక్ష నిర్వహించబడును. కావున అభ్యర్థులు తేది:29.03.2026 నాడు ఉదయం.10.30 గం.లకు పరీక్ష కేంద్రమునకు వచ్చి తమకు కేటాయించిన రోల్ నెంబర్ ను మరియు రూమ్ నెంబర్ ను పరిశీలించుకోగలరు మరియు మీయొక్క ఆధార్ కార్డు కాపీ ని తప్పక వెంట తీసుకొని రావాలని జిల్లా అధికారులు ప్రకటనలో తెలిపారు..

# ఘనంగా విద్యుత్ లైన్ మెన్ దివస్ ప్రోగ్రాం

**భూపాలపల్లి రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:**

భూపాలపల్లి రూరల్ సెక్షన్ లో పనిచేస్తున్న విద్యుత్ లైన్ మెన్ లకు ప్రశంసా పత్రం, శాలువాలతో సత్కరించిన జిల్లా ఎస్ ఈ మల్హార్ నాయక్ , డి ఈ టి జగదీష్ బాబు, డి నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా గ్రామాలలో నిరంతరం విద్యుత్కు అంతరాయం కలగకుండా , సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తున్న లైన్మెన్లను , సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో రూరల్ ఏ ఈ సురేష్, గుగులోతు నగేష్, ఎఫ్ఎం బలరాం, లైన్మెన్లు శ్రీకాంత్ రాజం మల్లేశం ,తిరుపతి ,బాబా సాదిక్ హైదర్, రవి ,భానుచందర్ ,రాజేందర్ ,మహేష్ సాగర్ ,గణేష్ ,యుశాల్ ,శ్రావణ్ పాల్గొన్నారు.



# వార్డు సభ్యులకు శిక్షణ తరగుతులు

**మొగుళ్లపల్లి, మార్చి05, ప్రభాత వార్త:**



గ్రామాల్లో రాజకీయాలకుతీతంగా ప్రజలకు సేవలు అందించే బాధ్యత గ్రామ పంచాయతీ పాలకవర్గానికే ఉంటుందని ఎంపిడివో సురేందర్ అన్నారు. గురువారం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు సంబందించిన 106 వార్డు సభ్యులకు ఐదురోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సురేందర్ మాట్లాడుతూ నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఎఎ అధికారులు ఉంటాయని, వారి విధులు గురించి, గ్రామపంచాయతీని ఏవిధంగా అభివృద్ధి చేసుకోవాలో ట్రైనర్స్ వివరిస్తారని ఆయన తెలిపారు. వార్డుసభ్యులు అందరూ సకాలంలో హజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టార్ ట్రైనర్స్, నరేష్, శరత్ చంద్ర, దేవేందర్, వేణు, సూపర్టెంట్ సత్యనారాయణ కంప్యూటర్ ఆపరేటర్ జి. తిరుపతి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అవగాహన కార్యక్రమం

**మొగుళ్లపల్లి, మార్చి05, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు మరియు సర్పంచ్ లకు ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణపై ఎంపిడివో సురేందర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయడానికి అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునిత, ఎంఈఓ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు...

# కర్ణవేధన మహోత్సవలో చిన్నారికి ఆశీర్వాదం

**మల్హార్ రావు, మార్చి 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షుడు ముద్రవేని సురేష్ మోనిక దంపతుల కూతురు ఆద్యశ్రీ కర్ణవేధన మహోత్సవం గురువారం జరుగగా ఈ మహోత్సవ కార్యక్రమానికి మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాడిచెర్ల వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్ లు హజరై చిన్నారి ఆధ్యశ్రీ ని ఆశీర్వాదించారు. వారి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సన్మానం చేసిన ముస్లిం మైనార్టీ నాయకులు

**భూపాలపల్లి, మార్చి 05, ప్రభాతవార్త:**



భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ గా ఎన్నికైన బుర్ర కొమురయ్య గౌడ్, అంబాల శ్రీనివాసు ను పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ఈ నెలలో పవిత్రమైన రంజాన్ పండుగ నమాజ్ కొరకు సి ఆర్ నగర్ లోని ఈద్గాలో నమాజ్ ప్రార్ధన చేయుటకు మున్సిపాలిటీ ద్వారా అవసరమైన మోలిక వసతులు కల్పించాలని చైర్మన్ బుర్ర కొమురయ్య కు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో జామ మజీద్ ,అబ్బసియ మజీద్ కమిటీ సభ్యులు అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, మాజీ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ ఇర్ఫాన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హఫీజ్ , మైనార్టీ యూత్ నాయకులు మహమ్మద్ అఫ్రోజ్, సాబీర్ ,హక్కని పాల్గొన్నారు..

# చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించిన వార్డు కౌన్సిలర్ బీర్రి కమల

**భూపాలపల్లి, మార్చి 05, ప్రభాతవార్త:**



శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం సుభాష్ కాలనీ అంగన్వాడి సెంటర్ 2 లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి అతిథులుగా 17వ వార్డు కౌన్సిలర్ బీర్తి కమల, శ్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ రజిత అంగన్వాడీ టీచర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధితుడి ఇంటి వద్దకే పోలీసులు

**-ఘటనా స్థలంలోనే ఎఫ్ఐఆర్**

**-బయ్యారం పోలీసుల వినూత్న ప్రయత్నం**

**బయ్యారం,మార్చి5,ప్రభాతవార్త:**

బాధితుల ఇంటి వద్దకే వెళ్లి పిర్యాదు స్వీకరించి అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసే నూతన ఒరవడికి బయ్యారం పోలీసులు శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో మొదటిసారిగా సీఐ రవీందర్ ఆదేశాలతో ఎస్సై తిరుపతి సిబ్బందితో కలసి బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రజల మన్ననలు పొందారు. సాధారణంగా ఏదైనా నేరం జరిగితే ఏ పరిస్థితులలో ఉన్నా బాధితులే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఈ విధానానికి స్వస్థి పలికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని



పరిస్థితిలో ఉన్న బాధితుని ఇంటి వద్దకు బయ్యారం పోలీసులు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బయ్యారం మండలకేంద్రానికి చెందిన రాయల సతీష్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపబడిన కారణంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదు ఇవ్వలేని స్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి ఘటనా స్థలానికి చేరుకొని బాధితుని నుండి పిర్యాదును స్వీకరించారు. బాధితుని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని న్యాయం ఆలస్యం కాకూడదనే ఉద్దేశ్యంతో సంఘటనా స్థలంలోనే ఆన్-సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బిఎన్ఎస్ చట్టంలోని కేసును నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపిని బాధితునికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఇంటి వద్దకే వచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల బాధితుడు సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేసే క్రమంలో బయ్యారం పోలీసులు చేపట్టిన ఈ సరికొత్త విధానంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ చర్య వలన బాధితులకు పోలీసులపై నమ్మకం పెరుగడమే కాకుండా దర్యాప్తు ప్రక్రియ కూడా వేగవంతం అవుతుందని ప్రజలు, అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## కలెక్టర్‌ను కలసిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం,మార్చి5,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్‌ను గురువారం కలెక్టరేట్‌లో బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బయ్యారం మండలకేంద్రంలో ఉన్న పలు సమస్యలను తీర్చాలని కలెక్టర్ దృష్టికి తేవడంతో సంబందిత శాఖల అధికారులు త్వరలోనే పరిష్కరిస్తారని హామి ఇచ్చినట్లు సర్పంచ్ శాంతికిషన్‌నాయక్ తెలిపారు.

## ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**బయ్యారం,మార్చి5,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను గురువారం జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాద్యాయుల హాజరు రిజిస్టర్, అంగన్వాడి స్టాక్ రిజిస్టర్, స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్‌షెడ్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదొవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్ధులకు ఎలాంటి మానసిక ఒత్తిడిలేకుండా వారికి అర్ధమయ్యే రీతిలో డిజిటల్ తరగతులు, ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలన్నారు. ఉపాద్యాయుని ఉపాద్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్ధిని గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాంనాయక్, తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపిక, ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

**గార్ల,మార్చి5,ప్రభాతవార్త:**

వరిపంటలో మెలైనా యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి రామారావు తెలిపారు. గురువారం మండలంలోని గోపాలపురంలో వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో తెగుళ్ల పురుగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వరిలో కాండం తొలిచే పురుగు జింక్ లోపం బ్యాక్టీరియా తెగుళ్లు గమనించడం జరిగిందని వీటి నివారణకు కార్టవ్ హైడ్రో క్లోరైడ్ అనే మందును 2గ్రాములు ఒక లీటర్ నీటికి ప్రొపినెబ్/జెడ్78 అనే మందుతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని సమగ్ర పోషక, సమగ్ర సస్యరక్షణ చర్యల వివరాల కొరకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.



## రైతులు పంటసాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-కేవీకే మల్యాల శాస్త్రవేత్త క్రాంతికుమార్**

**బయ్యారం,మార్చి5,ప్రభాతవార్త:**




రైతులు పంట పొలాల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాదించవచ్చని కేవీకే మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ క్రాంతికుమార్ అన్నారు. గురువారం బయ్యారం మండలం కొత్తపేటలోని రైతువేధికలో జాతీయ సహాజ వ్యవసాయ మిషన్‌పై ఏవో కే.రాజు అధ్యక్షతన జాతీయ సహాజ వ్యవసాయ మిషన్‌పై అవగాహన సదస్సు జరుగగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్దతులను రైతులు ఎక్కువగా అవలంభించాలని సూచించారు. రైతులు అడిగిన వరిపంటలో కాండం పురుగు సమస్యతో పాటు ఇతర వ్యవసాయ సమస్యలపై ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి తగిన సూచనలు అందించారు. అనంతరం బయ్యారం మండల వ్యవసాయ అధికారి, రైతులతో కలసి క్రాంతికుమార్‌ను కోటగడ్డ గ్రామంలోని వరిపంట పొలాలకు తీసుకెళ్లి అక్కడ పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## సారాయి అమ్మకందారులకు రూ.70,000జరిమానా

**మహబూబాబాద్ క్రైమ్,మార్చి5,ప్రభాతవార్త:**

సారాయి విక్రయిస్తున్న వారిపై రూ.70వేల జరిమానా విదించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి గురువారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ మున్సిపాలిటిలోని మూడుకోట్ల సెంటర్, కంరకబోడ్‌కు చెందిన బొమ్మగాని సామ్రాజ్యం, బొమ్మగాని ఆదిలక్ష్మి ఇద్దరు గతంలో సారియి విక్రయిస్తూ పట్టుపడగా వారిపై కేసులు నమోదు చేసి తహశీల్దారు ఎదుట బైండోవర్ చేయగా వారు మరల సారాయి అమ్ముతూ పట్టుబడడంతో వారి తహశీల్దారు ఎదుట హాజరుపరుచగా వారికి రూ.70వేల జరిమానా విదించగా వారు చెల్లించినట్లు తెలిపారు.



## నేటి నుండి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్ టౌన్,మార్చి5,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి ఆలయంలో నేటి నుండి జగన్నాద వెంకటేశ్వర స్వామి ఏకవిశతి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. నేడు ద్వజారోహణం, సంతానార్ధులకు గరుడ ప్రసాదం, 7న కళ్యాణ ఉత్సవరులకు పంచవింశతి, కలశాభిషేకం, ఎదుర్కొళ్లు, 8న శ్రీ భునీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం, 9న మూలవరులకు అష్టోత్తర శతకలశౌభిషేకం, 10న చక్రస్నానము, మహాకుంభప్రోక్షణ, ధ్వజ అవరోహణము, పుష్పయాగం, మహాదాశీర్వచనంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## ఆశా వర్కర్ల వేతనాలు చెల్లించాలి

**మహబూబాబాద్ టౌన్,మార్చి5,ప్రభాతవార్త:**




ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కంబాలపల్లి పిహెచ్‌సిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన మెనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామిలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆశా వర్కర్లకు వేతనాలు పెంచకపోగా గత రెండు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వ్యక్తిగత భీమా సౌకర్యం కల్పించాలని, ప్రమాదంలో మరణిస్తే 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరుణ, సునిత, రజిని, సరిత, సుకన్య, సావిత్రి, రమ్య, విజయ, కీర్తన, సునిత, సులోచన, లక్ష్మి, సైదమ్మ, సరస్వతి, పద్మ, యాకమ్మ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన నాయకులను సస్పెండ్ చేయాలి...

**చీకటి ఒప్పందాల నాయకులు కాకిరాల, కిషోర్ రెడ్డిలు....**

**మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారకులు....**

**డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం..**

*తొర్రూరు,మార్చి 5,ప్రభాతవార్త*

సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన నాయకులను సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. రాజకీయ ప్రస్థానం ద్రోహం అని. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు.వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు.వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడియో ఆధారా లు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమివేయాలని అధిష్టానాన్ని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






## బహుజన రాజ్యాధికారం కోసం స్వేరో పోరాటాలు

*తొర్రూరు మార్చి 5 ప్రభాతవార్త*

బహుజన రాజ్యాధికారం కోసం స్వేరో పోరాటాలు చేస్తుందని స్వేరో



మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భాషపంగు మహేందర్ తెలిపారు. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం స్వేరో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, రాంబాబు, రమేష్, రాజేష్, సుధీర్, అమీర్, మధుకర్, గిరిధర్, మధు, ప్రశాంత్, సతీష్, నాగరాజు, నగేష్, త్యాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్




ఆచార్య వి.రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకమని, విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం ద్వారా మహిళలు అన్నిరంగాలలో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కేయూ విశ్రాంతి ఆచార్యురాలు వి.శోభ మాట్లాడుతూ మహిళా విద్య ప్రాధాన్యతను వివరించారు. వైద్యురాలు డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో నాయకత్వ పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, విమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపక వర్గం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేయూ పిజి మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 ప్రభాతవార్త :*



పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి.) మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి ఆయన క్యాంపస్‌తోపాటు నగరంలోని వివిధ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని మైక్రోబయాలజీ విభాగం, జియాలజీ విభాగం, కామర్స్ కళాశాల, హ్యూమానిటీస్ భవనం, సుబేదారి కళాశాలలను పరిశీలించి పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహాచారి, విభాగాధిపతులు ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఈ.సుజాత, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ ఎం.లింగయ్య, డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్, డాక్టర్ సంకేనేని వెంకట్ పాల్గొన్నారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్ కూడా హాజరయ్యారు. పరీక్షలకు సుమారు 98శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డి ఎంపిక పట్ల సంబరాలు

*నెల్లికుదురు, మార్చి 05,ప్రభాత వార్త*

రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వంలో సీఎం ప్రధాన సలహాదారుగా తనదైన శైలిలో రాష్ట్రానికి సేవలందించిన ఈ ప్రాంత ముద్దుబిడ్డ, స్నేహశీలి వేం నరేందర్ రెడ్డినీ కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచారు, అనంతరం మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లతో కలిసి మాట్లాడుతూ సీఎం ప్రధాన సలహాదారుగా ఉండి జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అత్యధిక నిధులు అందించి అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. పార్టీ ప్రభుత్వానికి వారధిగా నిలిచి స్థానిక సమరం తో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో సత్తా చాటి అత్యధిక మునిసిపాలిటీలు కైవసం చేసుకోవడంలో తనదైన ముద్ర వేశారన్నారు అలాంటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎంపీగా దేశ అత్యున్నత పార్లమెంట్ కు వెళ్లడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన ఎంపికతో మండలానికి మహర్దశ వచ్చినట్లేనని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య, స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టే లీలా దేవేందర్ రెడ్డి, మధు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూగులోత్ భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వరి పల్లి పూర్ణచందర్, ఉప సర్పంచ్ జీలుకర సాంబమూర్తి, నాయకులు పెరుమాండ్ల జగన్ గౌడ్, చట్ల యాకయ్య, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు హెచ్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## కేయూ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో రూబీ ఫెస్ట్ -2026

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 11గంటలకు కళాశాల ఆడిటోరియంలోరూబీ జెస్ట్-26 టెక్నికల్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు రూబీ జెస్ట్-26 అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం.సదానందం, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి హాజరవుతారని తెలిపారు. ప్రత్యేక అతిథిగా వరంగల్ ఎన్.ఐ.టి స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య కె.కిరణ్‌కుమార్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ టి. అర్చన, ఎం. వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం. సురేందర్ వ్యవహరిస్తారని ఆచార్య కె.భిక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీలల్లో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రోగ్రాం డీ బుగ్గింగ్ జరుగుతాయి అని, విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తామన్నారు.

## వేం ఎంపిక పట్ల హర్షం

*గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త*

సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ గూడూరులో సంబురాలు



జరుపుకున్నారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ ల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ లో బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా, వెంగంపేట ఉప సర్పంచ్ కట్ల విష్ణు, నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి, పెసరి శివ, తండ ఏకాంబరం, హెచ్ శివ, గోపగాని యాదగిరి, మండల మల్లేష్, బద్రీనాథ్, హరి, శ్రీను సురేష్ పాల్గొన్నారు.

## కొండ గొర్రె పిల్లను అడవిలోకి...

*గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త*

మండలంలోని మట్టేవాడ శివారు పరికలతండా వద్ద గుర్తించిన కొండగొర్రె పిల్లను అటవీ అధికారులు తిరిగి అడవిలోకి వదిలిన సంఘటన గురువారం జరిగింది. తండా వద్ద కొండ గొర్రె పిల్ల ఉన్నట్లు సమాచారం అందుకున్న అటవీ అధికారులు గురువారం దానిని స్వాధీన పరుచుకుని అదే రోజు సీతానగరం శివారు భీమునిపాదం అటవీ ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టినట్లు తెలిపారు.

## భట్టి విక్రమార్క కొడుకు పెళ్లికీ హాజరైన బయ్యారం కాంగ్రెస్ నాయకులు.

*బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 5.*



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొడుకు సూర్యవిక్రమాదిత్య సాక్షి వివాహం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి జనార్ధన్,రామగిరి వెంకటేశ్వర్లు,ఆకునూరి సూర్యనారాయణ,నిమ్మల సోమిరెడ్డి,ఎరా హేమంత్ పాల్గొన్నారు.

## గంధంపల్లి వైద్యాశాలలో పారిశుద్ధ్య పనులు.

### కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్.

*బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 5.*

బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య పనులను సోమవారం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించారు.ఆసుపత్రి డాక్టర్ ఉస్మాన్ విజ్ఞప్తి మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రౌండ్ మొత్తం డోజర్ తో చదును చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉస్మాన్,పంచాయతీ సెక్రటరీ అలీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక....

### అధ్యక్షుడిగా ఎసల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గందసిరి యాకాంబ్రం..

*కేసముద్రం మార్చి 5 ప్రభాతవార్త....*

.కేసముద్రం మండలంలో పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో కేసముద్రం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా వార్త దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ ఎసల్ల సత్యనారాయణ,



ప్రధాన కార్యదర్శిగా పీపుల్స్ డైరీ పత్రికలో పనిచేస్తున్న గందసిరి యాకాంబ్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే ఉపాధ్యక్షులుగా మంద విక్రమ్, సోమవారపు శ్రీరాములు, కోశాధికారిగా తాడూరు ఉమేష్, జాయింట్ సెక్రెటరీ మిట్ట గడుపుల మహేందర్ ను ఎందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థంతో, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న కలం మిత్రుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా లేని ప్రెస్ క్లబ్ నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్క పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కూన శ్రీను, గాజుల రవి, జన్ను శ్రీను, కందుకూరి రాజు చారి, వంశీకృష్ణ, కాసు సతీష్, బాల,కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్కెలు తీర్చే కొంగుబంగారం కొమ్మలమ్మ జాతర

*కొత్తగూడ మార్చి 05 ప్రభాత వార్త :*

కోరికలు తీర్చే కొంగు బంగారం కొమ్మలమ్మ జాతర బుధవారం నుండి ప్రారంభంగా గురువారం ఉదయం మండలంలోని కోనాపురం అడవి ప్రాంతం నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో వనదేవతను అనగా వేర్లతో కూడిన కంక బొంగులను ఆదివాసులు తీసుకొస్తుండగా గ్రామంలో శివశక్తులు డప్పు వాయిద్యలతో వన దేవతను తీసుకొస్తూ ఉంటే గ్రామంలోని భక్తులు వారిపై నీళ్ల జల్లు తూ మేకలను కోళ్లను బలిదానం చేస్తూ ఉంటారు. రోడ్డుపై రక్త



మడుగులు ఏర్పడతాయి. దాదాపు 5 కిలోమీటర్ల నుండి కాలినడకన వనాన్ని తీసుకొస్తూ ఉంటారు. ఎంచగూడెంలోని నిలిచిన కొమ్మలమ్మ జాతర గుడి ప్రాంగణంలో వనాన్ని నిలబెట్టి భక్తిశ్రద్ధ లతో పూజలు నిర్వహిస్తారు. ఈ వనాన్ని తలపతులు వాస వంశీయులు, ఆలూరు వంశానికి సంబంధించిన వడ్డెలు కలిసి దేవతలను గుడి ప్రాంగణం కి తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. ఈ జాతర వాసులు వాసం నరసమ్మ లక్ష్మీ ్మనరసు, వాసం పాపయ్య, వాసం వీరస్వామి వాసం ప్రభాకర్, సాదిరెడ్డిపల్లి సర్పంచ్ ఆలూరి కిరణ్, ఆలూరు రాజు, ఆలూరు సమ్మయ్య, ఆలూరు శంకర్, గ్రామ పటేల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామల భక్త ప్రజలు సాదీ రెడ్డిపల్లి,కోనాపురం, ఎంచగూడెం, మొండ్రాయి గూడెం, మోకాళ్ళపల్లి, ఓటాయి తదితర గ్రామాల భక్త భక్తులు వచ్చి తమ కోరికలను తీర్చిన తల్లికి ముక్కులు చెల్లిస్తారు. కోరుకున్న కోరికలు నెరవేరాలని మొక్కలు ముక్కు కుంటారు.




## మొక్కజొన్న డబ్బులను వెంటనే చెల్లించాలి

*గంగారం మర్చి 5,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం పిఏసిఎస్ లో మొక్కజొన్న ధాన్యం విక్రయించి రెండు నెలలు గాడిసిన రైతులకు అందని



నగదు, అరుగలం కష్టం చేసి పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు రేటు వస్తుందని సొసైటీ లో పోస్తే ఇంత వరకు నగదు జామకాలేదని గురువారం రైతులు అందరు కలసి రోడ్డుపై బైటాయించారు,234 మంది రైతులు,కు సుమారు 5 కోట్ల చెల్లింపులు ఆగిపోయ్యాయి తదుపరి పంటకు పెట్టుబడి లేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతు పరిస్థితి అయోమయంగా ఉంది తమ డబ్బులు ఆగిపోయాయా అధికారుల నిరక్ష ్యమ్లా అని రైతులు అధికారుల పై మండి పడుతున్నారు ఈ సమస్య పై వెంటనే ప్రభుత్వం స్పందించి, పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో బాధిత రైతులు పాల్గొన్నారు

## పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో మాక్ పోలింగ్ నిర్వహణ...

*కేసముద్రం మార్చి 5 ప్రభాతవార్త....*

పాఠ్యాంశాలతోపాటు విద్యార్థుల కు నాయకత్వ లక్షణాలు పెంపొందించాలనే లక్ష ్యం తో సహా పాఠ్యాంశం అయినా ఎన్నికల నిర్వహణ పద్ధతిని విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా మాక్ ఎలక్షన్ కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ తీరును అభ్యర్థులు నామినేషన్ వేసే పద్ధతి మొదలుకొని ప్రచారం చేయుట, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల కౌంటింగ్ మొదలగు అంశాలను ఒక క్రమ పద్ధతిలో నిర్వహించి విద్యార్థులకు ఎన్నికల విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థులుగా జాటోత్ శివరాం, బొంపెల్లి శిరీష, ఎండి నఫియా అభ్యర్థులుగా పోటీలో నిలువగా, విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్నికల పద్ధతిలో పాల్గొని మొహమ్మద్ నఫియా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి నఫియా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ విద్యార్థులకు వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికల నిర్వహించిన తీరు నిజ జీవితంలో జరిగే కార్యక్రమాలకు ఒక ప్రాక్టికల్ ఉదాహరణగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బి రాజుగారు అన్నారు. చేస్తూ నేర్చుకోవడం ద్వారా ఎప్పటికీ వాళ్ళ మదిలో నిలిచిపోతుందని చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీవిద్య, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స్ల్‌టొప్పొతో కలసి మార్చి 6నుండి జూన్12వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంత పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలో ఆరోగ్యం, ఆరోగ్య కరమైన ప్రారంభాలు, కుటుంబ సంక్షేమశాఖ, ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, రోడ్డు భద్రతపై అవగాహన, సంక్షేమ అంశం, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలుపై సమీక్ష, పిల్లల భద్రత, విద్యా అంశం, పాఠశాలల మౌళిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, యువత, క్రీడల అంశంపై క్రీడాపోటీలు, యువజనోత్సవాలు, మహిళా సాధికారిత, స్వయం ఉపాధి, రుణాల సద్వినియోగం, వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, వచ్చదనం పెంపు తదితర కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. ఈ 99రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఐదు దశల్లో అమలు చేయబడుతాయని తెలిపారు. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలు నివేదికల రూపంలో సమర్పించాలన్నారు. కార్యక్రమం అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు జిల్లా స్థాయి

# నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**పాల్గొననున్న 194 మంది పోలీస్ సిబ్బంది**

**యువత కోసం ప్రత్యేకంగా వాలీబాల్, కబడ్డీ పోటీలు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



నిత్యం విధి నిర్వహణలో తలమునకలయ్యే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని అందించే లక్ష్యంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహణకు సర్వం సిద్ధమైంది. నేటి నుండి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ క్రీడా సంబరాలు జరగనున్నాయి. ఈ క్రీడల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన సుమారు 194 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. పురుషులు మరియు మహిళా సిబ్బందికి విడివిడిగా ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి పోటీలను నిర్వహించనున్నారు. నిరంతర పని ఒత్తిడిలో ఉండే సిబ్బందికి ఈ క్రీడలు ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా, వారిలో క్రీడాస్ఫూర్తిని, పరస్పర సమన్వయాన్ని పెంపొందిస్తాయని పోలీస్ అధికారులు తెలిపారు. పోలీస్‌ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసే క్రమంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో కింద ఈసారి యువతకు కూడా ప్రత్యేక పోటీలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల నుండి యువతను ఆహ్వానిస్తూ వారికి వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంత యువత ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. విజేతలకు ఆకర్షణీయమైన షీల్డ్‌లతో పాటు నగదు బహుమతులను కూడా అందజేయనున్నారు. ఈ క్రీడా వేదిక పోలీస్ సిబ్బందిలో ఐక్యతను చాటడమే కాకుండా, యువతను సామాజిక బాధ్యత వైపు మళ్లించేందుకు ఒక వేదికగా నిలవనుంది.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీటింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, ఇన్విజిలేటర్ల విధులు, విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, భద్రత వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు ఎలాంటి మాల్ప్రాక్టీసులకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించిన తదుపరి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఈ కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరం పరీక్ష జరుగుతుందని 228 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 10 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలి

**బయ్యారం,మార్చి5,ప్రభాతవార్త:**




జాతీయ సేవా పథకం గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని బయ్యారం మండలం నామలపాడు గ్రామంలో గురువారం ప్రిన్సిపల్ రాజు అధ్యక్షతన జరిగిన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ ఎం.అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా నాయకత్వ లక్షణాలు విద్యార్థిని విద్యార్థులు పెంపొందించుకోవచ్చని అన్నారు. జిల్లా కన్వీనర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడుతారని అన్నారు. సర్పంచ్ వర్స దీపాప్రకాష్‌దొర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.పున్నమి చందర్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- పరీక్షలకు 132మంది గైర్హాజరు**

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

**జనగామ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా ఏడవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16పరీక్షా కేంద్రాలలో ఏడవరోజు మొదటి సంవత్సరం జనరల్ 2925మంది విద్యార్థులకు గాను 31మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 2894 (98.94శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 1069మంది విద్యార్థుల హాజరుకు గాను 101మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 968 (90.55శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 3994మంది విద్యార్థులకు గాను 132మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 3862 (96.69శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షా కేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.



## హిందూ యువకులపై కేసు ఎత్తివేయాలి

### అంబేడ్కర్ విగ్రహం ముందు బీజేపీ నిరసన

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ నేతృత్వంలో ముఖ్య నాయకులు నిరసన తెలిపారు. గత నెల 19వ తేదీన శివాజీ జయంతి నిర్వహించిన ముగ్గురు హిందూ యువకులపై నమోదైన కేసును తొలగించాలని డిమాండ్ చేశారు. నిరసన తర్వాత యువకులను కలిసిన బీజేపీ నాయకులు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను త్వరలో కలుస్తామని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా జరిగిన శివాజీ జయంతి కార్యక్రమంపై సూమోటో కేసు పెట్టడాన్ని ఖండించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా నిర్వహించిన శివాజీ జయంతి కార్యక్రమంపై పెట్టిన సూమోటో కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అంటే కేసులు పెట్టడం కాదని ఎద్దేవా చేశారు. హిందువులు, శివాజీ అభిమానులు, ప్రజలు అంతా గమనిస్తున్నారని, కేసులకు భయపడరని పేర్కొన్నారు. హిందుత్వం గురించి ఎంత అణిచివేస్తే అంత పైకి హిందుత్వం లేస్తుందని పాగె రంజిత్ కుమార్ చెప్పారు. ప్రజలే మీ పాలనకు చరమ గీతం పడతారని హెచ్చరించారు. మండల ప్రజలను ఒకే చోట చూడాలని పిలుపునిచ్చారు. మిగతా పార్టీల జయంతి, వర్ధంతి కార్యక్రమాలపై కేసులు ఎందుకు పెట్టకుండా కేవలం హిందువులు కాబట్టి ముగ్గురు యువకులపై కేసు పెట్టారని ఆరోపించారు. కేసు రద్దు చేయకపోతే శివాజీ ఉత్సవ సమితి, ప్రజలు, యువత మద్దతుతో త్వరలో కాటారం బంద్‌కు పిలుపు ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మహాముత్తారం మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్, దుర్గం తిరుపతి, బొమ్మనా భాస్కర్ రెడ్డి, మహ్మద్ రఫీ, కన్నెబోయిన ఐలయ్య యాదవ్, జిల్లెల్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు బొంతల రవీందర్ ముదిరాజ్, గోగుల రాజేష్, మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్, నాయకులు నితిన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చిదినేపల్లిలో ఉత్సాహంగా గ్రామసభ

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

### సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిదినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలతో ముఖాముఖి చర్చించి, వారి వినతులను స్వీకరించారు. సభలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సర్పంచ్ సమాధానమిస్తూ.. గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రత్యేక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేసి, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి వీధిలో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ప్రతిరోజూ పంచాయతీ సిబ్బందితో చెత్తను సేకరిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. అలాగే, వేసవి దృష్ట్యా ప్రతి వాడలో తాగునీటి ఎద్దడి కలగకుండా నిరంతరం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు కాయిరి పోచమల్లు, నగరపు రజనీకాంత్, బౌతు ప్రభాకర్, బౌతు అరుణ మధుకర్, మంథెన రాజశేఖర్, మురుకుట్ల సుశీల రాజయ్య, కొడపాక స్వరూప దేవేందర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్థులు హాజరై సభను విజయవంతం చేశారు.

## మహాదేవపూర్‌ను పరిశుభ్రంగా, అందంగా ఉంచడమే మా లక్ష్యం

### మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను - అక్బర్ ఖాన్

### 8వ వార్డు సందర్శన..

మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను - అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి 8వ వార్డును సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. రోడ్ల ఇరువైపులా చేరిన వ్యర్థాలు, చెట్లు వంటి కష్టంలను గ్రామపంచాయతి సిబ్బంది చేత తొలగించారు. రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామపంచాయతి సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులను స్వయంగా అక్కడే నిలబడి పర్యవేక్షి ంచారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తనకు తెలియజేయాలని, వెంటనే పరిష్కారం చూపేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని సర్పంచ్ హసీనా బాను తెలిపారు. ప్రస్తుతం పవిత్ర రంజాన్ నెలలో ఉపవాసం ఉన్నప్పటికీ, తీవ్రమైన ఎండను లెక్కచేయకుండా గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత కోసం స్వయంగా పనులను పర్యవేక్షి స్తూ ప్రజలతో మాట్లాడటం గ్రామ ప్రజల్లో వ్యాప్తి చెందుతోంది. వారి అచంచలమైన సేవలకు అందరూ ప్రశంసిస్తున్నారు. సర్పంచ్ వెంట బీర్లవంచ చంద్రశేఖర్, మహ్మద్ బిన్ అలీ, నల్ల బుగ్గ సమ్మయ్య, నయీం ఉద్దీన్, కొండపల్లి రాములు, కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కృషితో మార్కెట్ యార్డు సమూల మార్పు

### ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య

కాటారం, మార్చి 5, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో కాటారం వ్యవసాయ మార్కెట్ యార్డులో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య పేర్కొన్నారు. గురువారం మార్కెట్ యార్డులో రూ. 20 లక్షల వ్యయంతో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి కార్యాలయం వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పాలకవర్గంతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ..గత పదేళ్లగా అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా తయారైన మార్కెట్ యార్డు, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఇప్పుడు అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యార్డులో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మార్కెట్ యార్డు చుట్టూ పటిష్టమైన కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, గతంలో కబ్జాకు గురైన యార్డు భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు పాలకవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరావు, రమేష్, రామకృష్ణ, ఇర్షాద్, రాజారాం, సంతోష్, మార్కెట్ సెక్రటరీ షరీఫ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలి

### పలిమెల ఎంపీడీవో సాయి పవన్

### మండల పరిషత్ లో ప్రజా పాలన ప్రగతి కార్యాచరణపై సమీక్ష

పలిమెల, మార్చి 5, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామపంచాయతీల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, ప్రజా సంస్థల అభివృద్ధి, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్ ప్రదేశాలు, బస్ స్టాండ్లు మరియు ఇతర ప్రజా సంస్థలను శుభ్రపరిచే కార్యక్రమాలను ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టాలని ఎంపీడీఓ సూచించారు. గ్రామాల్లో చెత్తను సక్రమంగా సేకరించడం, ఇళ్ల వద్దే తడి-పొడి చెత్తను వేరు చేయించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, చెత్తతో నిండిన కాలువలను డీసిల్టింగ్ చేయడం, గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పేందుకు బ్లీచింగ్ మరియు లైమ్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ నిర్వహించడం ద్వారా తాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. మౌలిక సదుపాయాలు, పచ్చదనం గ్రామపంచాయతీల ఆస్తులను సంరక్షి ంచడం, నేచర్ పార్కులు, కంపోస్ట్ షెడ్లు, ఇతర మౌలిక వసతులను మరమ్మత్తులు చేసి సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ తెలిపారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని, నర్సరీల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పచ్చదనం పెంపొందించేందుకు గ్రామస్తులను భాగస్వాములను చేయాలని సూచించారు. పెండింగ్ ఫైళ్ళు, పరిపాలనా సేవలుప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందించేందుకు కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి సమయానికి పరిష్కరించాలని ఎంపీడీఓ స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిపాలనా వ్యవస్థ సమర్థంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించాలని, వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ సాయి పవన్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ

మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం సూరారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సూరారం సర్పంచ్ మేకల శంకరమ్మ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ఇల్లు లేని నిరుపేదలకు పత్రాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఇండ్లు మంజూరు కి కృషిచేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు చల్ల మహేశ్వర్ రెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి, తలారి రవి, మేకల రాజు, సాగర్, తూడిచర్ల సోని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లారపు సారక్క, పిట్టల కిష్టయ్య, సెక్రటరీ అంజలి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు..

**కాటారం, మార్చి 5, ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి శైలజా రామయ్యర్ (ఐఏఎస్)ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారు మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి స్తూ నాయకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మంథని నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాలతో పాటు పలు గ్రామాల్లోని ఆంజనేయ స్వామి గుడులలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజల అనంతరం పలుచోట్ల పేదలకు అన్నదానం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను చేపట్టారు. మంథని గడ్డపై తన తండ్రి దివంగత శ్రీపాద రావు ఆశయాలకు అనుగుణంగా శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని, ఆయన వివాహ వార్షికోత్సవం తమకు పండుగ రోజని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు సోషల్ మీడియా వేదికగా మరియు వ్యక్తిగతంగా అనేక మంది రాజకీయ ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు అధికారులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి దంపతుల పేరిట ప్రత్యేక పూజలు

### ఆలయ ప్రాంగణంలో మిఠాయిలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామివారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. శుభానంద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన చేశారు. అర్చకులు పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. పూజాల అనంతరం ఆలయ ప్రాంగణంలో మిఠాయి పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, ఆలయ మాజీ డైరెక్టర్ లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్తమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, గందేసిరి మధుసుదన్, నాయకులు రేవెల్లి నాగరాజు, మాచర్ల అరుణ్, మాచర్ల కిరణ్, దూది వెంకటస్వామి, అరెవెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ

**మహాదేవపూర్, మార్చి 5, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలం సూరారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూరారం సర్పంచ్ మేకల శంకరమ్మ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ఇల్లు లేని నిరుపేదలకు పత్రాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఇండ్లు మంజూరు కి కృషిచేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు చల్ల మహేశ్వర్ రెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి, తలారి రవి, మేకల రాజు, సాగర్, తూడిచర్ల సోనీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లారపు సారక్క, పిట్టల కిష్టయ్య, సెక్రటరీ అంజలి తదితరులు పాల్గొన్నారు.

## మహా విజ్ఞాపన సభను విజయవంతం చేయాలి

**మహాముత్తారం, మార్చి 5, ప్రభాత్త వార్త**

2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని మార్చ్ 7 న ఇందిరపార్క్ వద్ద 2003 డిఎస్సీ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహా విజ్ఞాపన సభను కాటారం డివిజన్ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఉపాధ్యాయుడు భూక్య రవినాయక్ పిలుపునిచ్చారు. సమావేశం లో రవినాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా న్యాయమైన పాత పెన్షన్ కొరకు పోరాటం చేస్తున్నప్పటికి ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ ఇవ్వవచ్చుని చెప్పినప్పటికి ఇవ్వడం లేదన్నారు. ఇటీవల హైకోర్టు సైతం పాత పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినప్పటికి రాష్ట్ర ప్రభత్వం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నందున అన్నీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను ఒప్పించి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోవచ్చి పాత పెన్షన్ సాధించడానికి హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహావిజ్ఞాపన సభను కాటారం డివిజన్ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, తిపిరి రాజయ్య, భూక్య మల్సుర్, ప్రభాకర్, కుత్తడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

**మల్హర్ రావు, మార్చి 5, ప్రభాతవార్త**

మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్ల లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి వారి యొక్క విద్యా విధానం గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. రాయబోతున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో ఈ మండలంలోని అత్యధిక మార్కులు సాదిస్తారో వారికి ప్రత్యేకమైన బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించినటువంటి కస్తూర్బా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు ఉపాధ్యాయురాలకు చత్రపతి శివాజీ సేన తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన మండల కన్వీనర్ అజ్మీర నరేష్, చత్రపతి శివాజీ అభిమాని బండ శ్రీకాంత్ పటేల్, బండారీ శ్యామ్, ఊరుగొండ సాగర్, బండ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీలకు నిధుల మంజూరు హర్షం వ్యక్తం చేసిన ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్

**మహాదేవపూర్, మార్చి 5 ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాల మైనార్టీలకు కోటి 40,లక్షల రూపాయల నిధుల మంజూరు పట్ల కాళేశ్వరం గ్రామ ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్,హర్షం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీసుకుంటున్న చొరవ హర్షించదగ్గ విషయమని అన్నారు కాళేశ్వరంలోని మస్జీద్ 20,లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల స్థానిక మైనార్టీలు సంబరాలు జరుపుకున్నారు మైనార్టీ సోదరుల తరఫున ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో సమృద్ధిగా యూరియా

### రైతులు అవసరాన్ని మించి యూరియా కొనుగోలు చేయవద్దు

### జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు

**మల్హర్ రావు, మార్చి 5, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాలలో సమృద్ధిగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు తెలిపారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత అవసరాలకు తగు విధముగా యూరియా సరఫరా జరుగుతుందని, యూరియా సరఫరా లో ఎలాంటి అంతరాయం లేదని రైతులు తమ అవసర నిమిత్తం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. యూరియా దొరకదు అనే అపోహలో ముందస్తు పంటల కోసం యూరియాను కొనుగోలు చేయవద్దని తద్వారా ప్రస్తుత అవసరాలకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో యూరియా పూర్తిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో రైతులకు అవసరమైన యూరియా యాప్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని కావున రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ముందస్తు అవసరాల కోసం యూరియా కొనుగోలు చేయవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి పంట దాదాపు చివరి దశకు వచ్చిందని కావున యూరియా కొరత ఏర్పడే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో లేదని ఆయన వివరించారు. గత సంవత్సర యూరియా అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు గణనీయంగా పెరిగాయని అయినాప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని డీఏవో తెలిపారు.

## 99 డేస్ ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలి

### మండల ప్రత్యేక అధికారి బాపు రావు

**మల్హర్ రావు, మార్చి 5, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పక్కాగ అమలుచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి జె బాపు రావు అన్నారు. ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, తహసీల్దార్ కె రవి కుమార్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళా భవనానికి భూమి పూజ

ఆత్మకూరు, ప్రభాత వార్త మార్చి 5



ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో మహిళా భవనం నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద ఈ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ ఉప సర్పంచ్ కిన్నెర ప్రేమ్చంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి మహిళా భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామంలోని మహిళలు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించేందుకు ఈ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బాబురావు పంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి,మహిళా సంఘాల సిఏ లు సూరం రాధా, తాటి పర్తి పద్మ, గ్రామ మహిళలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొట్టడంతో వృద్ధురాలు మృతి

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 5 (ప్రభాత వార్త)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెటర్నరీ ఆసుపత్రి వద్ద వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో గంగిరెడ్డి రాధమ్మ ( 65) లారీ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న ఆమె మనవడు గంగిరెడ్డి కిరణ్ గాయపడగా అతనిని ఆసుపత్రికి తరలించారు. వీరు భీమదేవరపల్లి మండలానికి చెందిన వాసులుగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ రాధమ్మ మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వ్యక్తి అస్తిపంజరం లభ్యం

ఐనవోలు,ప్రభాతవార్త



గుర్తు తెలియని వ్యక్తి అస్తిపం జరం లభ్యమైనట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ గురువా రం తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం సింగారం గ్రా మ శివారులోని ఊర చెరు వులో కొద్ది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తి అస్తి పంజరం పడి ఉండగా అటుగా వెళ్లిన గ్రామస్తులు చూసి సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పర్వతగిరి సీఐ రాజగోపాల్, వరంగల్ కేఎంసి ప్రొఫెసర్,రెవెన్యూ అధికారు ల సమక్షంలో శవ పంచనామ నిర్వహించినట్లు తెలిపారు. ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ రామాలయంలో యాచకుడు గట్టయ్యగా గు ర్తించినట్లు తెలిపారు. జిపిఓ ఇ చ్చిన దరఖాస్తుపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ పంచనా మాలో మున్సిపల్ అధికారు లు,పోలీస్,రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## డ్రైనేజీ పనులకు శ్రీకారం సర్పంచ్ చింతల ఉమారవిపాల్

శాయంపేట, మార్చి 5 (ప్రభాతవార్త):

శాయంపేట గ్రామంలోని 2వ వార్డులో మండల పరిషత్ 202223 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన రూ.1,30,000 నిధులతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ చింతల ఉమా-రవిపాల్ గురువారం ప్రారంభించారు. చాలా కాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్న ట్లు సర్పంచ్ చింతల ఉమా-రవిపాల్ స్పష్టం చేశారు. ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, వార్డు సభ్యురాలు కోల సుజాత, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 5



పార్టీ కార్యకర్తలు మరియు వారి కుటుంబాలు పార్టీకి బలమైన ఆధారం అని, వారికి ఎప్పటికీ అండగా నిలుస్తానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రం మరియు పెంచికలపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన .. సముద్రాల సరో జన,పెరుమాండ్ల ఉప్పలయ్య, నాగెల్లి పాణి, పెంచికలపేట గ్రామానికి చెందిన కలకోట్ల సరోజన.. కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి కష్టకాలంలోనైనా తాను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేత ఆకుల సంజీవరెడ్డి, దామెర మాజీ వైస్ ఎంపీపీ ఎండి జాకీర్ అలీ, ఉప సర్పంచ్ భాష బోయిన పైడి మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ నత్తి సుధాకర్ మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ సభ్యులు పార్శ రవి పార్టీ మాజీ వార్డు సభ్యులు రేవూరి ప్రవీణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## 10 ఉత్తీర్ణతతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు బహుకరణ

పరకాల మార్చి 5 ( ప్రభాత వార్త )

పదవ తరగతి ఉత్తీర్ణతతోనే విద్యార్థినీ,విద్యార్థులకు మంచి భవిష్యత్తుని సూచిస్తుందని, విద్యార్థులకు 10వ తరగతి తొలిమెట్టని పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు మడికొండ సంపత్ కుమార్, టి పి సి సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శీను అన్నారు. గురువారం పట్టణంలోని విద్యాలయఉన్నత పాఠశాలలో మడికొండ బ్రదర్స్ తల్లిదండ్రులు సారమ్మ పోచయ్య జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులను వితరణ గా అందించారు. ఈ సందర్భంగా మడికొండ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, 10 సంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు ఆ తల్లిదండ్రుల ముఖంలో కనిపించే ఆనందానికి అవధులు ఉండవని, పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు వస్తే ఎంతో ఆనంద పడతారని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రాధాన్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని విద్యార్థులకు భవిష్యత్ లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి

పరకాల మార్చి 5 (ప్రభాతవార్త)



పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి స్పష్టం చేశారు. వార్డు ప్రజలతో కలిసి ఆయన గురువారం పర్యటించి, స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వార్డు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయించడంతో పాటు, పాత బోర్లకు మరమ్మతులు ఫ్లషింగ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. వార్డులో ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వార్డులో సమస్యలను దశలవారీగా పరిష్కరించి 1 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. చెత్తను వీధుల్లో వేయడం వల్ల అనేక వ్యాధులు సోకే ప్రమాదముందన్నారు. అదేవిధంగా కాలనీల్లో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి నీరు నిలవకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై పశువుల సంచారం

### బెంబేలెత్తుతోన్న ప్రజలు

### విచ్చలవిడిగా వదిలేసిన యజమానులు

### పట్టించుకోని అధికారులు

( పరకాల ప్రభాతవార్త )

డివిజన్ కేంద్రమైన పరకాలలోని ప్రధాన రహదా రులపై పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. వీటి వల్ల తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందో ళన చెందుతున్నారు. పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు ఎదుర వుతున్నాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీస్ సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు మరిన్ని ఇబ్బందులు పడుతు న్నారు. పశువుల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడితే యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకూ ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు...పశువుల సంచారంపై స్థానికులు అనేక సార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. బస్టాండ్ చౌరస్తా , వెల్లంపల్లి రోడ్డు,పాత ఎటిఎం సెంటర్ తదితర ప్రాంతాల్లో ఆవులు ప్రధాన రహదారిపై తిరగడం. పరిగెత్తడం, పడుకోవడం వంటి పనులు చేయడం వల్ల ఎపుడు ఏ ప్రమాదం ముంచుకొస్తోందోనని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆవులు దాడి కారణంగా అనేకమంది వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు గాయపడిన సంగతులు కోకొల్లలు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై బాధితులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి కూడా ఎటువంటి ప్రయోజనం కనిపించలేదంటూ పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నాం...ఆవుల సంచారం కారణంగా పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితంలేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

